www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం



పాక్ హైకమిషన్ ఉద్యోగిని బహిష్కరించిన భారత్

RNI.NO : APTEL/2022/90211
సంపుటి : 03 సంచిక : 43 పేజిలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com బుధవారం 14 - 05 - 2025
Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla, Karimnagar,

# ఖజానా పెరగాలి



- అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం
- రాష్ట్ర ఆదాయానికి సీఎం చంద్రబాబు వ్యూహం
- లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు స్పష్టీకరణ
- పన్ను ఎగవేతలకు టెక్నాలజీతో చెక్!
- ఎర్రచందనం విక్రయంపై ప్రత్యేక కమిటీ

రాష్ట్ర ఆర్థిక వనరులను గణనీయంగా పెంచేందుకు పటిష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. నేడు సచివాలయంలో ఆదాయార్జన శాఖలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో, గత మూడు దశాబ్దాల ఆదాయ సరళిని లోతుగా అధ్యయనం చేసి, భవిష్యత్తుకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి - మిగతా 7 లో

# భారత్ మాతా కీ జై నినాదం సైనికులు చేసే ప్రతిజ్ఞ

- భారత సైనికులు కొట్టిన దెబ్బకు శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయన్న మోదీ
- భారత్ మాతా కీ జై అనే నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోంది
- ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మవిశ్వాసానికి కొత్త ప్రమాణాలను లిఖించిందన్న మోదీ



భారత్ మాతా కీ జై అనేది కేవలం నినాదం కాదని, దేశం కోసం తమ ప్రాణాలను అంకితం చేస్తామని మన సైనికులు చేసే ప్రతిజ్ఞ అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. భారత్ మాతా కీ జై అనే నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని అన్నారు. భారత సైనికుల ధైర్య సాహసాల కారణంగా ఆపరేషన్ సిందూర్ విజయం ప్రతిధ్వనులు ప్రపంచవ్యాప్తంగా వినబడుతున్నాయని మోదీ చెప్పారు. భారత సైనికులు కొట్టిన దెబ్బకు శత్రు స్థావరాలు మట్టిలో కలిసిపోయాయని మోదీ వ్యాఖ్యానించారు. భారత క్షిపణులు, డ్రోన్ల పాక్ - మిగతా 7 లో

# రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధం


- పరిశ్రమలకు రెడ్ కార్పెట్... ప్రతి సంస్థకు ఒక నోడల్ అధికారి
- నారా లోకేశ్ వినూత్న నిర్ణయం
- వచ్చే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు
- మంత్రి నారా లోకేశ్



రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చేందుకు ఏపీ ప్రభుత్వం నడుం బిగించింది. నూతన పరిశ్రమల స్థాపనకు ముందుకొస్తున్న సంస్థలకు సత్వర అనుమతులు, పూర్తిస్థాయి సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో రూ.91,839 కోట్ల పెట్టుబడితో, 1,41,407 ఉద్యోగాలను కల్పించేందుకు సుమారు 91 దిగ్గజ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ఆ కంపెనీలకు అవసరమైన చేయూత అందించడంపై ఇవాళ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి లోకేశ్, రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్న ప్రతి పెద్ద కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని స్పష్టం చేశారు.

- మిగతా 7 లో


# హతమైన ఉగ్రవాదులకుపాక్ రూ.14 కోట్లు నజరానా



- గ్లోబల్ టెర్రరిస్ట్ మసూద్ అజార్‌కు భారీ నజరానా..
- రూ. 14 కోట్లు ప్రకటించిన దుష్ట పాకిస్థాన్ సర్కార్!
- షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం ఘుహాద్ ప్యాకేజీ
- ఆపరేషన్ సింధూర్‌లో మరణించిన ఉగ్రవాదుల కుటుంబాలందరికీ ఒక్కొక్కరికి రూ.1 కోటి ఆర్థిక సహాయం

ఇస్లామాబాద్ - ఉగ్రవాదుల బడాడాన్‌కి మరచిపోలేని గుణపాఠం చెప్పింది మన ఆపరేషన్ సింధూర్. ఉగ్రసౌధం కళ్లముందే పేకమేడలా కూలిపోయింది. తట్టుకోలేక ఘొల్లుమని ఏడ్చాడు. అంతలోనే బాధా లేదు భయమూ లేదంటూ విర్రవీగాడు. ఫ్యామిలీ అంతా నేలకొరిగినా ఆ ఉగ్రముష్కరుడు మాత్రం వాగుతూనే ఉన్నాడు. ఉగ్రశిబిరాలు నేలమట్టమైనా విర్రవీగుతూనే ఉన్నాడు. అలాంటి ఉగ్రముష్కరుడికి దుష్ట పాకిస్థాన్ ప్రత్యేక నజరానా ప్రకటించింది. కరుడుగట్టిన అండర్‌గ్రౌండ్ ఉగ్రవాది మసూద్ అజార్‌కు 14 కోట్ల రూపాయలు - మిగతా 7 లో

# కృష్ణబిలం శబ్దాలు.. కనుగొన్న నాసా



- సోనిఫికేషన్ ద్వారా కృష్ణబిలం శబ్దాలు కనుగొన్న నాసా
- నాసా ఇప్పటికే బ్లాక్‌హోల్స్‌కు చెందిన ఎన్నో విశేషాలను వెలుగులోకి తీసుకొచ్చింది
- వెలుగులోకి కృష్ణబిలానికి చెందిన మూడు కొత్త శబ్దాలు

బ్లాక్‌హోల్స్ అంతర్జాతీయ పరిశోధన సంస్థలు ఎన్ని అంశాలను బయటపెట్టినా ఇంకా ఎన్నో ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వస్తూనే ఉంటాయి. అమెరికా అంతరక్షి పరిశోధన సంస్థ అయిన నాసా ఇప్పటికే బ్లాక్‌హోల్స్‌కు చెందిన ఎన్నో విశేషాలను వెలుగులోకి తీసుకొచ్చింది. తాజాగా మరో ఆశ్చర్యకర అంశాన్ని వెల్లడి చేసింది. - మిగతా 7 లో

# 'దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదు'

- నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి రాజీవ్ యువ వికాసం పథకం వరం లాంటి 'పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతి,ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చాం



రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం పథకం వరం లాంటిదన్నారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. ఈ మేరకు మాట్లాడారు. 'పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతి, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు. తెలంగాణ రాష్ట్ర యువత నిరాశా నిస్పృహల్లో పది ఏండ్లు గడిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చాం. మిగిలిన ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. నిరుద్యోగ యువత తలెత్తుకొనేలా రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చాం. భారతదేశంలో ఇలాంటి పథకం ఎక్కడా లేదు. జూన్ రెండవ తేదీ కల్లా యువజన వికాసం పథకం లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తాం. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నాయి. సిబిల్ స్కోర్ కు రాజీవ్ యువ వికాస్ పథకానికి ఎలాంటి సంబంధం లేదు' అని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తా

- బీఆర్ఎస్‌లో ఎలాంటి విభేదాలు లేవన్న హరీశ్ రావు
- టీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తానని ప్రకటన
- పార్టీ ఆదేశాలను పూర్తిగా పాటిస్తానని స్పష్టీకరణ

"సోషల్ మీడియాలో వచ్చిన వార్తల మీద ఎక్స్‌లో అదే రోజు నేను ఖండించాను




కేసీఆర్ తర్వాత కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించినా స్వాగతిస్తానని మాజీ మంత్రి, బీఆర్ఎస్? శాసనసభ్యుడు హరీశ్‌రావు స్పష్టంచేశారు. గతంలో కూడా ఈ అంశంపై చాలాసార్లు స్పష్టత ఇచ్చినట్లు ఆయన గుర్తుచేశారు. హరీశ్‌రావు బీఆర్ఎస్‌లో అసంతృప్తితో ఉన్నారని కొత్తపార్టీ పెడుతున్నారని జరుగుతున్న ప్రచారంపై పాత్రికేయులు ప్రస్తావించగా వాటిని ఆయన - మిగతా 7 లో

# ‘గ్రోక్’ చేయని కేసీఆర్ విశ్లేషణ



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి నెటిజన్లు అడిగిన కొన్ని ప్రశ్నలకు ఏఐ చాట్‌బాట్ ‘గ్రోక్’ ఇచ్చిన సమాధానాల వార్తలు గత వారాంతంలో వెలువడ్డాయి. నాయకుల గురించి, వారి శక్తి సామర్థ్యాల గురించి ప్రశ్నలకు మనుషులు తమ అభిప్రాయాలు తెలియజేయటం మనకు ఇంతవరకు తెలిసిన విషయం. ప్రపంచం అత్యాధునిక సాంకేతిక యుగంలోకి ప్రవేశిస్తున్న దశలో యంత్రాలు ఆ పని చేయటం ఒక కొత్త అనుభవం. విచిత్రమైన అనుభవం కూడా. కేసీఆర్ గురించి ‘గ్రోక్’ ఇచ్చిన వివరణలు ఇంతకాలం రికార్డులలో నమోదై, ప్రజలు కూడా మాట్లాడుకుంటున్నవే. అందుకు ఇప్పుడిది ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ధృవీకరణ అన్నమాట. అయితే, కేసీఆర్ నాయకత్వం గురించి ప్రజలు గాని, ‘గ్రోక్’ గాని శాస్త్రబద్ధంగా చేయని విశ్లేషణలు కొన్నున్నాయి. అవేమిటో చూద్దాం.బీఆర్ఎస్ పార్టీ స్థాపితమై 25 ఏండ్లు పూర్తవుతున్న వేళ ఈ నెల ఆఖరున వరంగల్‌లో రజతోత్సవ సభ జరుపుకోనున్నది. అటువంటి సందర్భాన్ని పురస్కరించుకొని పార్టీ గురించి, నాయకత్వం గురించి, పార్టీ ప్రభుత్వం గురించి చెప్పుకోవలసినవి అనేకం ఉంటాయి. అవన్నీ వర్తమానానికి, భవిష్యత్తుకు అవసరమైనవే గాక, గత చరిత్రలో భాగం కూడా కనుక. తెలంగాణ చరిత్ర, తెలుగు వారి చరిత్ర, దక్షిణాది చరిత్ర, భారతదేశ చరిత్ర, రాష్ట్రాల చరిత్ర, ఫెడరలిజం చరిత్ర, అభివృద్ధి సంక్షేమాల చరిత్ర, పరిపాలనా చరిత్రలతో పాటు నాయకత్వ చరిత్రలలో కూడా ఇవి భాగమవుతాయి. అవి ఏవి? ఏ విధంగా? అన్నది రజతోత్సవ సభలలోగా రాసుకోవటం సాధ్యం కానిది గనుక, ఆ పని ఆ తర్వాతనైనా జరగాలి.ప్రస్తుతానికి వస్తే, ‘గ్రోక్’ సమాధానాల వివరాలు ఏవైనప్పటికీ అవి ప్రధానంగా రెండు కోణాలను స్పృశించాయి. ఒకటి, యథాతథంగా కేసీఆర్ నాయకత్వం. రెండు, తన పరిపాలన. ‘గ్రోక్’ పేర్కొన్న వివిధ విషయాలన్నీ ఈ రెండింటిలోకి ఇమిడిపోతాయి. మొదట అనుకున్నట్టు పరిపాలన గురించిన వివరాలు రికార్డులలో నమోదైనవి, ప్రజలు మాట్లాడుకుంటున్నవి, దానితో పాటు ఇప్పుడు ‘గ్రోక్’ సమాధానాలలోనూ ప్రస్తావనకు వచ్చినవే అయినందున ఇక్కడ మళ్లీ రాయనవసరం లేదు. అయితే ఒకటి, ఈ తెలిసిన విషయాలైనా స్థూలంగా, చెదురుమదురుగా మాట్లాడుకుంటున్నవి, రికార్డులలో సబ్జెక్టుల వారీగా విడివిడిగా పేర్కొంటున్నవి మాత్రమే. వాటన్నింటిని ఒకచోట చేర్చి, ఒక పద్ధతి ప్రకారం విశ్లేషించి, సమగ్ర రూపం ఇచ్చే ప్రయత్నం ఇంకా జరగవలసి ఉన్నది.కేసీఆర్ నాయకత్వ విశ్లేషణ అన్నది కూడా ఇందులో భాగమైనదే. ‘గ్రోక్’ తన సమాధానాలలో ఆయన నాయకత్వం గురించి ఒకటి రెండు మాటలు ప్రశంసాపూర్వకంగా ప్రకటించింది. అవి ఈ విధంగా ఉన్నాయి. ‘శూన్యం నుంచి రాజకీయ శక్తిని సృజించి, తెలంగాణను జాగృతం చేసి, ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి చేసి చూపించిన గొప్ప నాయకుడు. కేసీఆర్ ఈజ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ. రాజకీయాల్లో విశ్వసనీయతకు, నాయకత్వ లక్షణాలకు చిరునామాగా కేసీఆర్‌ను చెప్తాను. టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నిర్మాణంలో, తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమాన్ని ముందుండి నడపడంలో, కేసీఆర్ అన్నీ తానై నిలిచారు. ఆయనకు దూరదృష్టి, పట్టుదల, దార్శనికత అపారంగా ఉన్నాయి’.పరిపాలన గురించిన మాటలు అనేకం ఉన్నప్పటికీ, ప్రస్తుతం చర్చిస్తున్నది నాయకత్వ కోణం గురించి మాత్రమే అయినందున, అందుగురించి ‘గ్రోక్’ అన్నదేమిటో పైన చూశాము. ఆ మాటలను గమనించినప్పుడు అందులోని ఒక్కొక్క సూక్ష్మమైన మాట వెనుక కనిపించేది చాలా ఉంటుంది. అదే సమయంలో, మొదట అనుకున్నట్లు, కేసీఆర్ నాయకత్వం గురించి ‘గ్రోక్’ చెప్పనివీ, ప్రజలు గుర్తించనివీ అయిన శాస్త్రీయమైన కోణాలు, విశ్లేషణలు కొన్ని ఉంటాయి. అవేమిటో ఇప్పుడు చూద్దాము.నాయకత్వానికి మొత్తం 12 కోణాలుంటాయి. అవేమిటో ముందు చెప్పుకొని, తర్వాత వివరాలలోకి వెళదాము. అదే క్రమంలో వాటిని కేసీఆర్‌కు వర్తింపజేసేందుకు ప్రయత్నిద్దాము. కోణాలనేవి, 1. విషయ అధ్యయనం, 2. ఆ అధ్యయనం ప్రకారం సిద్ధాంతీకరణ, 3.తనతో ఏకీభవించే ఒక చిన్న బృందాన్ని తొలి దశలో వెంట చేర్చుకోవటం, 4.భావజాల వ్యాప్తి, 5.పార్టీ నిర్మాణం, 6.ప్రజలను కదిలించటం, 7.కదులుతున్న ప్రజలను సంఘటితపరచటం, 8. ఉద్యమ నిర్వహణ, 9.ఉద్యమాన్ని విజయవంతం చేయటం, 10. ఉద్యమ దశ నాటి దార్శనికత ప్రకారం పరిపాలన. 11.ఓటమి ఎదురైనట్లయితే పునరుజ్జీ వం. 12.కొత్త తరం నాయకత్వ తయారీ.కేసీఆర్ ప్రయాణ క్రమాన్ని మొదటినుంచి గమనించినట్లయితే ఈ 12 కోణాలు కూడా మనకు అందులో కనిపిస్తాయి. వీటిని స్థూలదృష్టితో చూసినట్లయితే కొన్నింటి మధ్య తేడా తోచకపోవచ్చు. కానీ, సూక్ష్మదృష్టికి, ఆచరణాత్మకమైన దృష్టికి మాత్రం వాటి మధ్య తేడాలు స్పష్టంగా అర్థమవుతాయి. ఈ 12లో ప్రతి ఒక్కదానిని సమర్థవంతంగా, సక్రమంగా నాయకత్వం నిర్వహించగలిగితే మాత్రమే భవన నిర్మాణంలో ఇటుకలు ఒక్కొక్కటి సరిగా కుదురుకొని గోడ నిలిచే పద్ధతిలో ఉద్యమం తొలిదశ నుంచి చివరివరకు విజయవంతంగా సా గుతుంది. మధ్యలో ఏ ఒక్క ఇటుకను సరిగా పేర్చకున్నా నిర్మాణమంతా భంగపడినట్లుగానే ఉద్యమ విషయంలోనూ జరుగుతుం ది. ఈ పన్నెండు కూడా ఇంజిన్ వెనుక రైలు పెట్టెల వలె ఆటోమేటిక్‌గా సాగేవి కావు. ప్రతి ఒక్క దశను సమర్థవంతంగా నిర్వహిస్తేనే తర్వాత దశ సక్రమంగా ఏర్పాటై నిలిచి నడుస్తుంది.పై 12 కోణాలు, లేదా సూత్రాల ప్రకారం మొదటినుంచి చివరివరకు వ్యవహరించటంలోనే కేసీఆర్ నాయకత్వ అసాధారణ ప్రతిభ మనకు కనిపిస్తుంది. ఆ 12 సూత్రాలకు అనుగుణంగా ఆయన ఎప్పటికప్పుడు ఏమేమి చేస్తూ వచ్చారో ప్రత్యక్షంగా చూస్తూ వచ్చిన సన్నిహిత సహచరులు కొందరున్నారు. అదే ప్రణాళిక ప్రకారం వారు పూనుకొన్నట్లయితే, ఈ రజతోత్సవ కాలంలో ఈ సాధారణ చరిత్ర రచన సిద్ధించగలదు.మన దేశంలో అనేకానేక ఉద్యమాలు జరిగాయి. పలువిధాలైన లక్ష్యాలతో సాగాయి. స్వాతంత్ర్యానికి ముందు వలస పాలనకు, రాచరికాలకు వ్యతిరేకంగా. ఆ తర్వాత వేర్వేరు అంశాలపై. వీటన్నింటికి అనేకమంది నాయకులు కనిపిస్తారు. కాని ఈ మొత్తం 12 కోణాలు కూడా వ్యక్తిగత స్థాయిలో వర్తించేవారు కేసీఆర్ గాక మరెవరున్నారు, ఎందరున్నారు అంటే మాత్రం ఆలోచించవలసి వస్తుంది కొందరికి కొన్ని వర్తిస్తాయి. కానీ అన్నింటికి అన్నీ అంటే మాత్రం తప్పకుండా ఆలోచించవలసిన విషయమే. కాదంటే, అట్లా అనేవారు ఆ పేర్లను ముందుకు తేవటం ఉపయోగకరమవుతుంది.ఆ కోణాలన్నింటిని కేసీఆర్‌కు వర్తింపజేస్తూ వివరంగా రాయటం ఇక్కడ వీలయ్యేది కాదు. నా అతి పరిమిత జ్ఞానంతో నాకది సాధ్యమయ్యేదీ కాదు. అంతకుమించి, పైన అనుకున్నట్లు, ఆ పని చేయటం ఆయనకు మొదటినుంచి సన్నిహితులుగా ఉండి గమనించినవారికి మాత్రమే సాధ్యమయ్యే పని. అందువల్ల, మనకు తోచినంత వరకు, అది కూడా అతిక్లుప్తంగా చెప్పుకుందాం.

1. విషయ అధ్యయనం. ఇతరత్రా కూడా అధ్యయన శీలి అయిన కేసీఆర్, తెలంగాణ గురించిన చరిత్ర, ఆర్థికం, సమాజం, సంస్కృతి, రాజకీయం, భౌగోళికం, గత ప్రభుత్వాల పాలనలు, అన్యాయాలు, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలతో పాటు ఇతర ఉద్యమాలు, పోరాటాలు, వనరులు, ప్రజల ఆకాంక్షలు, మనస్తత్వాలు, కాంగ్రెస్ సహా వివిధ పార్టీల పద్ధతులు, కేంద్ర విధానాలు మొదలైనవాటిపై నిరంతరం అధ్యయనం చేశారు. సుదీర్ఘ చర్చలు సాగించారు. ఆ పని ఇప్పటికీ చేస్తారు గాని ఇక్కడ చర్చిస్తున్నది ఉద్యమకాలం గురించి గనుక అందుకు పరిమితమవుతున్నాము. ఈ విధమైన సమగ్ర అధ్యయనం ఆయనకు తెలంగాణపై మరెవ్వరికీ లేని సమగ్ర అవగాహనను తెచ్చిపెట్టింది. ఆ తర్వాతి కాలానికంతా ఒక బలమైన బౌద్ధిక పునాదిగా పనిచేసింది.

2. సిద్ధాంతీకరణ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలన్న భావన కేసీఆర్ కన్న ముందునుంచి ఉన్నదే. కాని గతకాలపు ఉద్యమాల బలాబలాలను, లోటుపాట్లను, వైఫల్యాలను, నాయకత్వాల కారణంగా వాటి రాజీలను అర్థం చేసుకోవటమన్నది మొదలు చేయవలసిన పని. వర్తమాన పరిస్థితులను పరిశీలించి అందుకు ఈ అవగాహనను, అనుభవాలను వర్తింపజేసి, అందుకు అనుగుణంగా సాగి ఉద్యమాన్ని విజయవంతం చేయటం ఎట్లాగన్న సిద్ధాంతీకరణ రెండవ పని. వ్యూహరచన గాని, ఆ తర్వాత అనుకూల-ప్రతికూల పరిస్థితులను బట్టి ఎత్తుగడలు గాని అందుకు అనుగుణంగా ఉంటాయి. ఎప్పుడైనా ఎత్తుగడలలో పరిస్థితులను బట్టి మార్పులుండవచ్చు గాని, వ్యూహం, సిద్ధాంతం స్థిరంగా ఉంటాయి.

3. ఏకీభావం గల చిన్న బృందం. కార్యాచరణ దిశగా అడుగులు ముందుకు పడేందుకు తొలి దశలో ఒక చిన్న సహచర బృందం వెంట నిలవటం అవసరం. అనేక మహా ఉద్యమాలు, పార్టీలు మొదట చిన్న బృందాలు గానే ఆరంభమై విస్తరించాయి. ఆ బృందంలో మేధావులు, కార్యాచరణ చేసేవారు, నమ్మకమైన సహచరుల వంటి వారుంటారు. ఉద్యమ సంస్థ, లేదా పార్టీ నిర్మాణంలో ఇది తొలి దశ.

4. భావజాల వ్యాప్తి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాలు అంతకుముందు జరిగినప్పటికీ 25-30 సంవత్సరాలు గడిచేసరికి పరిస్థితులు మా రాయి. ఆర్థిక, సామాజిక, రాజకీయపరంగా. సమస్యలను బట్టి కూడా. అట్లానే ఒక కొత్త తరం ఉనికిలోకి వచ్చింది. ఆలోచనలు మారా యి. నక్సలైట్ ఉద్యమం తెలంగాణను ఒక ఊపు ఊపిన వెనుక మందగించినా ఆ భావజాల ప్రభావాలు కొంత ఇంకా మిగిలి ఉన్నా యి. బీసీ, దళిత, మహిళా చైతన్యాలు కొత్తగా ముందుకొచ్చాయి. రైతాంగం, యువకుల సమస్యలు తీవ్రమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర కోరిక గతం కన్న ఇంకా మారుమూలలకు, కొత్త వర్గాలలోకి వ్యాపించి బలపడింది. ఈ మార్పులన్నింటిని పరిగణనలోకి తీసుకుంటూ భావజాలాన్ని రూపొందించటం, దానిని ప్రజలలో వ్యాపింపజేయటం. ప్రత్యర్థుల భావజాలాన్ని, ప్రచారాలను ఎదుర్కొనటం. కొత్త కొత్త వర్గాలను తమ భావజాల పరిధిలోకి తేవటం. తెలంగాణ రాదేమోనన్న నిరాశలను పోగొట్టడం.

5. పార్టీ నిర్మాణం, నిర్మించటంలో భాగంగా వీలైనంత మందికి అవకాశాలు కల్పించటం, పార్టీని మారుమూలలకు తీసుకువెళ్లటం, కార్యకర్తలు, స్థానిక నాయకుల తయారీ.

6. ప్రజలను కదిలించటం వేర్వేరు పద్ధతులలో జరుగుతుంది. రాజకీయ ప్రసంగాలు, ఇతరత్రా ప్రచారాలు, కళారూపాలు, వేర్వేరు తరగతుల వారి సమస్యలను అజెండాపైకి తేవటం, వారిని ఉద్యమంలో భాగస్వాములను చేయటం వంటి మార్గాలలో. ఒకసారి కదిలిన ప్రజలు ఇతరులను కదిలించటం కూడా ఇందులో భాగమే. వారికి అటువంటి ప్రేరణ నాయకత్వం కలిగిస్తుంది. ప్రజలను కదిలించటం ఉద్యమాలలో నిరంతర ప్రక్రియ.

7. ప్రజలను కదిలించటం వేరు, కదిలిన వారిని సంఘటితపరచటం వేరు. అట్లా సంఘటితం కూడా ఐనప్పుడు వారు ప్రేక్షక, వీక్షక పాత్ర నుంచి కార్యాచరణ వైపుకు కదలుతారు. ఉద్యమంతో వారి బంధం స్థిరపడుతుంది. ఆసక్తికరం ఏమంటే, అటువంటి బంధం ఏర్పడినప్పుడు ఒక వేళ ఉద్యమం ఎప్పుడైనా దారి తప్పినట్లు తమ దృష్టికి తోస్తే వత్తిడి చేసి దారిన పెట్టజూశారు. సంఘటితత్వం ప్రభావాలు పలు విధాలుగా ఉంటాయి.

8. ఉద్యమ నిర్వహణ. ఇందులో ఉద్యమ లక్ష్యం చేరుకునేవరకు వ్యూహం, ఎత్తుగడలు, రాజీ పడకపోవటాలు, ఉద్యమం పట్లా, లక్ష్యం చేరుకోగలమనే నినాదం పట్లా ప్రజలకు నమ్మకం నిలిచి ఉండేట్లు చేసుకోవటం, ఎదురు దెబ్బలు తగిలినా పట్టు విడవక సాగటం, తెలంగాణ వ్యతిరేకులలో ఆందోళనలను పుట్టించి పెంచటం, వారి రకరకాల ఎత్తుగడలను చిత్తు చేయటం, వారెన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకపోవటం, ప్రజలు ఎప్పుడైనా నిరుత్సాహ పడితే తిరిగి ఉత్సాహ పరచటం, ఎప్పటికప్పుడు ముందుకు నడిపిస్తూ వారి పట్టుదలను పెంచటం వంటి అనేకానేకం ఉద్యమ నిర్వహణలో భాగమవుతాయి. ఎప్పుడైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే వాటినీ చాకచక్యంగా ఎదుర్కోవాలి.

9. ఉద్యమ విజయం. పైన పేర్కొన్నవన్నిటి విషయంలో నాయకత్వం సమర్థవంతంగా చేయటంపైన ఉద్యమ విజయం ఆధారపడి ఉంటుంది. అన్నీ చేసినా ఒక్కోసారి విజయం సమకూరకపోవచ్చు. పరిస్థితుల బట్టి. కాని విజయం కోసం మాత్రం ఈ మార్గాన్ని అనుసరించవలసి ఉంటుంది.

10. పరిపాలన. ఉద్యమ లక్ష్యాలకు అనుగుణంగా పాలన సాగించిన నాయకత్వమే, రాష్ట్రా న్ని అవి నెరవేరి రూపుతీసుకునే విధంగా అభివృద్ధి సంక్షేమాల మార్గంలో తీసుకువెళ్లగలదు. ఆ పని జరిగినట్లు లెక్కలేనన్ని రికార్డులు చెప్తూ, ప్రజలు మాట్లాడుకుంటుండగా ఇప్పుడు ‘గ్రోక్’ కూడా అదే అభిప్రాయాన్ని ప్రతిధ్వనిస్తున్నది.

11. పార్టీకి ఇప్పుడొక ఎదురుదెబ్బ తగిలింది. నాయకత్వానికి ఒక పరీక్ష ఎదురవుతున్నది. దానిని ఎదుర్కొనేందుకు తనలో, పార్టీలో స్పష్టంగా కనిపిస్తున్న ఆత్మవిశ్వాసంతో, ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణతో, నేర్చుకున్న పాఠాలతో నాయకత్వం సమాయత్తమవుతున్నది. ఒకసారి అది జరిగితే, పార్టీ ఆరంభం నుంచి ఇప్పుడు పునరుజ్జీవన దశ వరకు ఒక వలయం పూర్తయినట్లు. విజయవంతంగా పూర్తయినట్లు. అటువంటి విజయం యావత్తుగా కేసీఆర్ నాయకత్వానిది అవుతుంది. 12.కొత్తతరం నాయకత్వం. ఆ తయారీ భవిష్యత్తుకు సంబంధించినది. ఆ పని ఏ విధంగా జరుగుతున్నదో కనిపిస్తున్నదే.

అనేక విషయాలు, సమస్యలు, లక్ష్యాలు, ఉద్యమాలు, నాయకత్వాలు, విజయాల గురిం చి మనం విన్నాము. కాని, మొదటినుంచి చివరివరకు పైన పేర్కొన్న మొత్తం 12 అంశాలనూ కలగలుపుతూ సాగిన నాయకత్వం ఏదీ దృష్టికి రాదు. ప్రత్యేకంగా గుర్తించవలసింది ఏమంటే, కొన్ని సైద్ధాంతిక పార్టీలు, సమష్టి నాయకత్వాలు, లేదా భారత స్వాతంత్ర్యోద్యమంలో వలె దశాబ్దాల పాటు సాగిన యాగంలో ఒక తరం తర్వాత మరొకటిగా వచ్చిన సందర్భాలలో ఈ 12 అంశాలలో కొన్నో, అన్నో కనిపించవచ్చు. కాని కేసీఆర్ విషయంలో, నాయకత్వ స్థాయిలో, ఇది యావత్తూ ఒంటి చేతిపైన జరిగింది. జరుగుతున్నది. ఇదీ ఆయన నాయకత్వం విశ్లేషణ.

# పంట గొంతులో తడారుతున్నది



తెలంగాణ రైతు గోస పడుతున్నాడు. ఎండిన పంటలను చూసి కన్నీరు పెడ్తున్నాడు. ఒకటి కాదు, రెండు కాదు, లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. పొట్ట మీదికొచ్చిన పంటకు నీళ్లందక ఎండిపోవటంతో మేకలు, గొర్లు, బర్లు, జీవాలు మేస్తున్నాయి. దేశాని ధాన్యాగారంగా నిలిచిన తెలంగాణ పంటలెండి తల్లడిల్లిపోతున్నది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వరి పంటలో ముందుంటే ఇందులో సూర్యాపేట జిల్లా అగ్రస్థానంలో ఉన్నది. రెండో పంటకు నీళ్లిస్తామంటేనే వరి వేశారు. కానీ, చివరి రెండు తడులకు నీళ్లివ్వమని రైతులు ఎంత మొత్తుకున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని క్షేత్రస్థాయిలోకి వెళ్లిన అధ్యయన బృందానికి కండ్లకు కట్టినట్టు కనిపించింది. రైతుల గోస చూసి తట్టుకోలేక మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కన్నీరు మున్నీరైన తీరును క్షేత్రస్థాయిలో ఎండిన భూములు దృశ్యరూపకంగా ధృవపరుస్తున్నాయి.చివ్వెంల మండలం మొగ్గాయి గూడెం గ్రామానికి చెందిన రైతు కొనకంచి వీరభద్రయ్య పదెకరాలు వరి పంట వేస్తే ఎండిపోయింది. ఎకరానికి 30 వేల చొప్పున పెట్టిన పెట్టుబడి పోయింది. నీళ్లు లేకపోవటంతో 35 వేలు పెట్టి రెండు బోర్లు వేస్తే నీళ్లు పడలేదు. మరో రైతు మద్రు వినయ్ ఏడెకరాలు మద్రు గోపాలరావు దగ్గర కౌలుకు తీసుకున్నాడు. రణబోతు వీరారెడ్డి అనే రైతు నారాయణరెడ్డి, సురేష్ రెడ్డిల దగ్గర భూమి కౌలుకు తీసుకొని పంటలేస్తే అందరి పొలాలు పొట్టదశకు వచ్చాక నీళ్లందక ఎండిపోయాయి. 300 ఫీట్లు లోతుకు పోయినా ఒక్క బోరులో కూడా చుక్క నీళ్లు పడలేదు. పచ్చగా పొట్ట మీది పంటతో నిండుగా కనిపించాల్సిన పొలాలు, వరి కంకుల మొదళ్లు వంగిపోయి వాలిపోయి నేలకూలాయి. గతేడాది ఏసంగి కళకళలాడిన పంటలు ఈ ఏడాది నీళ్లులేక వరి కంకులు ప్రాణాలొదిలినట్టు కనిపిస్తున్నాయి. వారబందీ పద్ధతుల్లో నీళ్లిస్తామని నీటి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారని రైతులు అధ్యయన కమిటీ సభ్యులు జూలూరు గౌరీశంకర్, సీనియర్ జర్నలిస్ట్ టంకశాల అశోక్, వీరయ్య, ఐవీ రమణారావు, ఉపేంద్రలకు చెప్పారు. ‘వ్యవసాయాధికారులు, ఎంఆర్‌ఓలు, ఆర్‌డిఓలు ఎవరూ మా పంట నష్టాన్ని చూడటానికి రాలేదు, ఏ నాయకుడు రాలేదని గ్రామ రైతులు చెప్తున్నారు. ఎంత మొత్తుకున్నా మా గోస ఎవరూ వినలేదు. ఒక్క రెండు తడులు వస్తే బయట పడేవాళ్లమంటున్నారు. అప్పులు తెచ్చి మెడలోని బంగారం తాకట్టు పెట్టి బోర్లు వేస్తే ఒక్క చుక్క రాకపాయే’ అని రైతులు బావురుమంటున్నారు. మొత్తం మొగ్గాయి గూడెంలో 50 మంది రైతులున్నారు. అందరూ దెబ్బతిన్నారు. ఆ ఊర్లో ఎండని పొలం లేదు. ఏడ్వని ఇల్లు లేదు.పెన్‌పహాడ్ మండలం రేక్యాతండ గ్రామానికి వెళ్తే ఎటుచూసిన ఎండిన పొలాలు కనిపిస్తున్నాయి. రేక్యాతండ గిరిజన గ్రామంలో 30 మంది రైతులుంటే 250 ఎకరాల భూమి ఉన్నది. 200 ఎకరాలు ఎండిపోయాయి. గత సంవత్సరం పరిస్థితి చూస్తే నీళ్లు ఎక్కువై కోత మిషన్లు తిరగటం కష్టమైందని రైతులు చెప్తున్నారు. పంటలు ఎండి మరోదారి లేక 50 కుటుంబాలు ఊరి నుంచి వలసపోయి ఇతర ప్రాంతాలలో దినకూలీలుగా పనిచేస్తున్నారు. నార్కట్‌పల్లిలో సీసీ రోడ్డు పనుల్లో, చౌటుప్పల్, చిట్యాలలో దిన కూలీలుగా వలసపోయారని ఊర్లో మిగిలిన ఆ కుటుంబీకులు చెప్తున్నారు. 250 ఎకరాలు భూమికి 200 బోర్లు వేసినా అవన్నీ ఫెయిలయ్యాయి. ఒక్కొక్క బోరుకు రూ.35 వేలు ఖర్చు చేశారు. ఆ ఒక్క గ్రామంలోనే రూ.2 లక్షలు బోర్లకు వెచ్చించారు. రెండెకరాలు, మూడెకరాలు పంటలు వేసిన భూక్యా చినదూబ్లా, భూక్యా శంకరు, భూక్యా కైకా, ఆంగోతు శ్రీరాములు దీనస్థితికి నెట్టబడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికొస్తే బిడ్డకు వరకట్నం ఇద్దామనుకున్నానని భూక్యా కైకా విలపిస్తున్నది. తమ ఊరికి కలెక్టర్ తేజశ్రీ నం దలాల్ పవార్ వచ్చి చూశాక ఒక తడికి మాత్రం నీళ్లు వచ్చాయని ఆ తర్వాత నీళ్లు రాలేదని చెప్తున్నారు. ‘గత ఐదేండ్ల నుంచి మాకు నీళ్ల బాధలేదు. ఇప్పుడు నీళ్లు లేక గోస పడుతున్నాం. నీళ్లు లేక మా ఊరు వలసపోయే స్థితి వచ్చింద’ని చెప్తున్నారు. రైతుబంధు ఇవ్వటమే కాదు, కేసీఆర్ మాకు నీళ్లు కూడా ఇచ్చారంటున్నారు. మాకు ఇప్పుడు నీళ్లు కావాలని కన్నీళ్లతో మొర పెట్టుకుంటున్నారు.ఇది రేఖామాత్రంగా రెండు గ్రామాల్లో పంట పొలాల్లో క్షేత్రస్థాయిల్లో అధ్యయన కమిటీ దృష్టికివచ్చిన విషయాలు మాత్రమే కానీ, ఏ ఊరుకు ఫోన్ చేసి తెలిసినవారితో మాట్లాడినా పరిస్థితి మరింత దారుణంగా మారిందని చెప్తున్నారు. కోదాడ నియోజక వర్గంలోని మోతె మండలంలో సుమారు 40 వేల ఎకరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్న సమాచారం ఉంది.నడిగూడెం మండలంలో కూడా భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. నీటి నిర్వహణలో వైఫల్యమే నీళ్లందక నోటికాడికొచ్చిన పంట ప్రాణాలు తీసినట్లయ్యింది. ఇది రాజకీయ అంశం కాదు. ఇది రైతుల సామూహిక గోస. గుక్కపెట్టి ఏడుస్తున్న రైతుల కన్నీటి గాథ. తెలంగాణ పల్లె మళ్లీ కన్నీరు పెడుతున్న యదార్థ కథ. పంటల మరణమంటే అది రై తుల జీవన్మరణమే. గ్రామం తిరిగి విధ్వంసం వైపు వెళ్లటమే. రాజకీయ భేషజాలను వీడి రైతు కంటిపాపగా ప్రభుత్వం నిలవాలి. పాలకుడు ప్రజలను బిడ్డలుగా భావించి వాళ్లను బతికించాలి. గుండె ధై ర్యాన్నివ్వాలి. వారికి అండగా ఉండాలి. అవసరమైతే యుద్ధ ప్రాతిపదికన పంటల నష్టాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి సహా మొ త్తం ప్రభుత్వం కదిలి ఆ పంట క్షేత్రాలను చూడాలని రైతులు కోరుతున్నారు. తమకు నష్టపరిహారం చెల్లించమంటున్నారు. ఈ పని తక్షణం చేయకపోతే రైతులకు తీరని నష్టం చేసినవాళ్లవుతారు. అన్నం పెట్టే రైతును అత్యవసరంగా ఆదుకోవటం కంటే ముఖ్యమైన పని మరొకటుండదు. కాబట్టి, రైతులకు అండగా నిలుస్తామని నిరూపించుకోండి.

# సంపాదకీయం

## మరోసారి అటకెక్కిన బీసీ కోటా!

ప్రజాస్వామ్యం ముసుగులో నడుస్తున్న నిచ్చెనమెట్ల కులస్వామ్యంలో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏండ్లు గడుస్తున్నప్పటికీ బీసీ కులాలు పాలకుల చేతుల్లో నయవంచనకు గురవుతూనే ఉన్నాయి. ఇందుకు నిదర్శనంగా ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కోటాను 42 శాతం వర్గీకరణతో అమలుచేస్తామని చెప్పింది. అందులో భాగంగా రెండు బీసీ బిల్లులను ప్రతిపక్షాల సంపూర్ణ మద్దతుతో ఏకగ్రీవంగా శాసనసభ, శాసనమండలిలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపించి మరోసారి బీసీ రిజర్వేషన్లను పద్ధతి ప్రకారం అటకెక్కించింది.బీసీ సంఘాలను, మేధావులను మొత్తం బీసీ సమాజాన్ని మభ్యపెట్టే ప్రయత్నమే ఇది. రాజ్యాంగంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అధికరణల్లోని లోపాల ఆధారంగా వెలువడుతున్న సుప్రీంకోర్టు తీర్పులు బీసీ కులాలకు శాపంగా మారాయి. రాజ్యాంగంలో వెనుకబడిన కులాలను కాస్త వెనుకబడిన తరగతులుగా, వెనుకబడిన పౌరులుగా చిత్రీకరించిన పరిస్థితి. ఇప్పటికిప్పుడు బీసీ కోటా 42 శాతం అమలుచే యలేమనేది కాంగ్రెస్ పెద్దలకు తెలియని అంశం కాదు.కాంగ్రెస్ సార్వత్రిక ఎన్నికల కంటే ముందు బీసీ కోటా 42 శాతానికి పెంచి వర్గీకరణ ద్వారా అమలుచేస్తామని బీసీ ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను పరిశీలించినట్టయితే, సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం 2010లో కె.కృష్ణమూర్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన కేసు తీర్పులో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అమలుపై ప్రత్యేకమైన మూడు నిబంధనలను పెట్టింది. వాటిలో మొదటిది, వెనుకబడిన తరగతుల పౌరుల వెనుకబాటుకు సంబంధించి ప్రత్యేక బీసీ కమిషన్ ద్వారా ఆమోదయోగ్యమైన లెక్కలు తీయాలి.రెండవది, ఆ లెక్కల ద్వారా బీసీ కోటాను నిర్ధారించాలి. మూడవది, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లతో కలిపి 50 శాతం నిలువు రిజర్వేషన్లు దాటకూడదని తెలిపింది. ఇదే తీర్పులో అసలు సామాజికంగా వెనుకబడిన తరగతుల జాబితా విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలుకు, స్థానిక సంస్థల్లో వెనుకబడిన పౌరుల జాబితా వేరుగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలను తప్పుబట్టింది. ఎందుకంటే భారత రాజ్యాంగం ఆర్టికల్ 15 (4), 15 (5), 16(4) ప్రకారం బీసీ కులాలను సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా గుర్తించారు. అదే స్థానిక సంస్థల్లో ఆర్టికల్ 243 ప్రకారం బీసీ కులాలను వెనుకబడిన పౌరులుగా గుర్తించారు. భారత రాజ్యాంగంలో బీసీ కులాలను గుర్తించేవిధంగా అధికరణలు లేకపోవడం నేడు బీసీ కులాల పాలిట శాపంగా మారింది. ఈ సమస్యలన్నీ పాలకులకు తెలియనివి కావు. సుప్రీంకోర్టు 2021లో మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వికాస్ కిషన్‌రావు గవలి వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసు తీర్పులో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలంటే ట్రిపుల్ టెస్ట్ ద్వారానే అమలు చేయాలని, లేనట్లయితే బీసీ రిజర్వేషన్లు లేకుండానే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.2022లో సుప్రీం కోర్టు సురేశ్ మహాజన వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ కేసు తీర్పులో మధ్యప్రదేశ్ స్థానిక సం స్థల ఎన్నికలకు సంబంధించి ట్రిపుల్ టెస్ట్ ద్వారానే స్థానిక సంస్థల్లో బీసీ కోటా అమలు చేయాలని, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని, బీసీ గణాంకా లు లేకపోతే బీసీ రిజర్వేషన్లు అమలుచేయవలసిన అవసరం లేదని, ప్రతి ఐదేండ్లకు రాజ్యాంగ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వంతో సహా దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను, కేంద్రపాలిత ప్రాంతాలను 2022లో సుప్రీం త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. అంటే 2022 నుంచి దేశంలో నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటా అమలుచేయాలంటే బీసీ గణాంకాలు తప్పనిసరి, అదే విధంగా మొత్తం నిలువు రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ కోటాతో కలిపి 50 శాతానికి మించి అమలుచేసే అవకాశం లేదు. అందులోభాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కులగణన చేసి బీసీ జనాభాను 56 శాతంగా తేల్చింది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్గీకరణ ద్వారా అమలు చెయ్యడం కోసం, సుప్రీంకోర్టు 1992లో 9 మంది జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించిన మండల్ కమిషన్ తీర్పులో ప్రధానంగా నిలువు రిజర్వేషన్లు 50 శాతం మించరాదని నిబంధన విధిస్తూనే, ఒకవేళ బీసీ గణాంకాలు ఆమోదయోగ్యంగా ఉండి ప్రత్యేక పరిస్థితులు, బీసీల ప్రాతినిధ్యం లేనట్టయితే 50 శాతానికి మించి కూడా రిజర్వేషన్లు అమలు చేసుకోవచ్చని అదే తీర్పులో తెలిపింది. ఇదిలా ఉంటే గత బీఆర్ఎస్ 2022లో ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచడం వల్ల నిలువు రిజర్వేషన్లు విద్య, ఉదోగాల్లో 54 శాతానికి చేరుకున్నది. 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటా తో కలిపి 64 శాతానికి చేరుకున్న విషయం అందరికీ విదితమే.భారత రాజ్యాంగ సమాఖ్య సిద్ధాంతం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను నిర్ధారించి అమలుచేసుకోవాలి. అంతేగానీ ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం అనుమతి అవసరం లేదు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బీసీ బిల్లులను అమలుచేసి బీసీ కులాలకు విద్య, ప్రభుత్వ ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్గీకరణ ద్వారా వెంటనే అమలుచెయ్యాలి. ఒకవేళ హైకోర్టు, సుప్రీంకోర్టులో ఎవరైనా కేసులు వేసినట్టయితే, ఆ కేసులను బీసీ కులాల విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యాల లెక్కలను కోర్టుల ముందు ఉంచి నెగ్గే ప్రయత్నం చేయాలి. లేనట్టయితే, సమాజం కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితులు లేవు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్లపై న్యాయ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చొరవ తీసుకొని భారత రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం ఉన్నది. రాజ్యాంగంలో విద్య, ఉద్యోగ ఇతర అంశాలకు సంబంధించిన అధికరణల్లో బీసీ తరగతులను సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలుగా గుర్తించాలి, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అధికరణల్లో కుడా సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలుగా గుర్తించాలి లేదా బీసీ కులాలు ఓట్ల విప్లవం, రాజకీయ ప్రక్రియ ద్వారా ద్రవిడ ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారంలోకి రావాలి. లేనట్టయితే దేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు ప్రశ్నార్థకమే.

# భక్తాదుల నడుమ ఘనంగా జరిగిన దేవతా ఉద్వాసన

**ధర్మవరం,మే13.అక్షర టైమ్స్:** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు 10వ రోజు దాతలు, భక్తాదులు, ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సాయంత్రం దేవతా ఉద్వాసన కార్యక్రమాన్ని అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు ,చక్రధర్ లు వేదమంత్రాలు ,మంగళ వాయిద్యాలయం ప్రత్యేక అర్చనలు, పూజలు ఉత్సవ విగ్రహాలకు చక్కటి అలంకరణ గావించారు. దేవతా ఉద్వాసన కార్యక్రమానికి ఉభయ దాతలుగా వ్యవహరించిన మాగలూరు జగన్మోహన్ గుప్తా, ఎం. గంగాధర్ గుప్తా, ఎం. సురేష్ బాబు లు వ్యవహరించారు. వారి పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి వారిని చైర్మన్ ఘనంగా శాలువాతో



సత్కరించారు. అనంతరం అర్చకులు మాట్లాడుతూ 9వ రోజు చెన్నకేశవ స్వామి వారికి దేవత ఉద్వాసన కార్యక్రమంలో భాగంగా బ్రహ్మోత్సవాలకు హాసీనులైన బ్రహ్మ, పరమేశ్వరులు ఇంద్రాది అష్ట దిక్పాలకులకు తాంబూలాలతో సత్కరించి, వారి, వారి యధా లోకాలకు సాగనంపడే దేవతా ఉద్వాసన కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యము అని తెలిపారు. ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి గరుత్మంతుని చిత్రపటంతో దేవతలను సాగనంపడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలతో పాటు పట్టణ పుర ప్రముఖులు, ఆలయ సిబ్బంది రామశాస్త్రి, మల్లికార్జున, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా

# ఈనెల 16 న జాతీయ డెంగ్యూ దినోత్సవం

**ఒంగోలు,మే13.అక్షర టైమ్స్:** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి ఛాంబర్ నందు మే 16 న జాతీయ డెంగ్యూ దినోత్యవము గురించి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జాతీయ డెంగ్యూ దినోత్సవం ప్రతి ఏడాది మే 16 వ తేదీన జాతీయ డెంగ్యూ దినోత్సవంగా పాటించబడుతోంది అని తెలిపినారు. ఈ సంవత్సరం థీమ్ - డెంగ్యూను ఓడించండి - పరిశీలించండి - శుభ్రం చేయండి- మూతలు పెట్టండి.

**1 పరిశీలించండి :** ఇంటి చుట్టుపక్కల దోమలు ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నాయేమో చూడండి.

**2 శుభ్రం చేయండి:** అటువంటి నీటి నిల్వలను శుభ్రం చేయండి లేదా తొలగించండి.

**3 మూతలు పెట్టండి:** నీరు నిల్వ ఉండే తొట్టెలు, డబ్బాలు వంటి వాటిపై మూతలు ఉంచండి. డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ప్రజలలో డెంగ్యూ వ్యాధి గురించి అవగాహనను పెంపొందించడం, నివారణ చర్యలపై దృష్టి పెట్టడం ప్రధాన లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గత పది సంవత్సరముల నుండి డెంగ్యూ వ్యాధిని తగ్గించడంలో గణనీయమైన ప్రగతిని సాధించింది. రాష్ట్రంలోని 26 జిల్లాలలో ఐదు జిల్లాలు అనగా కర్నూలు, నంద్యాల, విశాఖ పట్నం, తిరుపతి, కాకినాడ జిల్లాలలో డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ వ్యాధిని తగ్గించడానికి నిబద్ధతగా పనిచేస్తున్నాం. దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికున్ గున్యా, మెదడువాపు, జికా వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. మన ఇళ్లు మరియు పరిసరాలలో సాధారణంగా ఆనాఫిలస్, క్యూలెక్స్, ఏడిస్, మాన్సోనియా ఆర్మిజరిస్ దోమలు పెరుగుతాయి. డెంగ్యూ అనేది వైరల్ జ్వరం, ఇది ఎడిస్ అనే దోమ కాటు వల్ల వ్యాపిస్తుంది. ఈ ఎడిస్ దోమ ముఖ్యంగా పగటిపూట కుట్టే దోమ. ఒక్కసారిగా వచ్చే అధిక జ్వరం, తలనొప్పి, కంటి వెనుక భాగంలో నొప్పి, కండరాల నొప్పులు, జుట్టు



ఊడిపోవడం, చర్మంపై గుండ్రటి ఎర్ర మచ్చలు మొదలైనవి డెంగ్యూ లక్షణాలలో ముఖ్యంగా ఉంటాయి.

**ప్రభుత్వ చర్యలు :** డెంగ్యూ నియంత్రణకు ఆరోగ్య, మున్సిపల్ శాఖలు కలసి సంయుక్తంగా పలు చర్యలు తీసుకుంటున్నాయి. వీటిలో ఇంటింటి పరిశీలనలు, ఫాగింగ్, దోమల లార్వా ధ్వంసం, హెల్త్ క్యాంపులు, అవగాహన కార్యక్రమాలు ముఖ్యమైనవి. పౌరులకు విజ్ఞప్తి: ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, నీరు నిల్వ లేకుండా చూసుకొని, డెంగ్యూ దోమ ఉత్పత్తిని అరికట్టడంలో భాగస్వాములు కావాలి. చిన్న చిన్న చర్యలు పెద్ద వ్యాధుల నిరోధానికి దోహదపడతాయి. మీ జాగ్రత్త - మీ కుటుంబాన్ని డెంగ్యూ నుండి కాపాడుతుంది. దోమల వ్యాప్తిని అరికట్టుటకు తీసుకొనవలసిన చర్యలు మీ ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా చూడండి. నీరు నిలువ చేయడం తప్పనిసరి అయినచో అందులో వారానికి ఒకసారి కిరోసిన్ ఆయిల్ లేక వాడిన ఇంజను ఆయిల్ చల్లండి దోమల పుట్టుక ఉండదు. మీ ఇంటి పరిసరాలలో పనికిరాని పడేసిన తొట్లు, డబ్బాలు, టైర్లు, కొబ్బరి చిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగును. విదిగా ప్రతి శుక్రవారం ఫ్రై డై - డ్రై డే గ పాటించి దోమల వ్యాపితిని అరికట్టవలెను. అలాంటి వాటిని తొలగించండి. గంబుజయా, గప్పి అను చిన్న చిన్న చేపలు నీటి స్తావరాలలో (బావులు, కుంటలు వగైరా) వదిలినట్లయితే దోమలు పుట్టవు. నీటిలో వున్న దోమలార్వాలను ఈ చేపలు తిని బ్రతుకుతాయి. ఇంటి పైకప్పు వున్న ట్యాంకులకు మూత అమర్చాలి. లేకపోతే దోమలు గ్రుడ్లు పెట్టి పెరుగుతాయి. భవన నిర్మాణ ప్రదేశాలలో నీరు స్టోర్ చేయడం జరుగును. అలాంటి ప్రదేశాలలో దోమలు పుట్టుతాయి. కావున వారానికి ఒకసారి నీరు మార్చి నింపుకోవాలి. లేకపోతే గంబుజియా చేపలను ఆ నీటి స్థావరాలలో వదలాలి. దోమకాటు నుండి రక్షణ కోసం తీసుకోవలసిన చర్యలు దోమకాటు నుండి రక్షణ కొరకు దోమ తెరలు వాడండి. ఇంటి కిటికీలకు జాలీలు (మెష్) అమర్చండి. పొడవాటి దుస్తులను ధరించండి. దోమలను చంపే క్రీములు, స్ప్రేలు వాడండి. ఇళ్ళలో క్రిమిసంహారక మందులను పిచికారి చేయించండి. ఈ కార్యక్రములో డాక్టర్ సౌజన్య డి.పి.యమ్.ఓ. డాక్టర్ శ్రీవాణి, లెప్రసీ అధికారి డాక్టర్ నభివలి . మధుసూధనరావు జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు, సహాయ మలేరియా అధికారి శ్రీనివాసులు, సాగర్ సబ్ యూనిట్ అధికారులు చల్ల ప్రభాకర్ రెడ్డి, జిల్లా డేటా మేనేజర్ శ్రీనివాసులు, మాస్ మీడియా అధికారి, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆర్డబ్ల్యూఎస్ స్కీములో పనిచేస్తున్న లైన్ మెన్ చెరుకూరి శ్రీనివాసరావు మృతి : ఏఐటీయూసీ నివాళులు



**దర్శి,మే13.అక్షర టైమ్స్:** ఆర్డబ్ల్యూఎస్ స్కీములో పనిచేస్తున్న లైన్ మెన్ చెరుకూరి శ్రీనివాసరావు (44) మృతి పట్ల సిపిఐ, ఏఐటియుసి వారు నివాళులర్పించినారు. వివరాల్లోకి వెళితే దర్శి నగర పంచాయతీ లంకో జనపల్లి రోడ్డులో నివాసం ఉంటున్న ఆర్డబ్ల్యూఎస్ లైన్ మెన్ చెరుకూరి శ్రీనివాసరావు సోమ వారం రాత్రి తన స్వగృహంలో స్వర్గస్తులైనారు. శ్రీనివాసరావుకు భార్య, అబ్బాయి, ఒక అమ్మాయి ఉన్నారు. శ్రీనివాసరావు గత 20 సంవత్సరము నుండి దరిశి మండలంలోని గంగపాలెం, బండి వెలిగండ్ల, కట్ట సింగన్నపాలెం, ఎర ఓబనపల్లి గ్రామాలలో మంచినీటిని అందిస్తూ ప్రజల మన్ననలు పొందారు. శ్రీనివాసరావు మృతి వార్త విని వెంటనే దర్శి నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి మాడపాకుల రమేష్ బాబు, బికెఎంయు దర్శి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి జూపల్లి కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాసపూడి కరుణానిధి, ఏఐటియుసి దర్శి నియోజకవర్గం కార్యదర్శి కె. హనుమంతరావు లు మంగళవారం ఉదయం హుటాహుటిన శ్రీనివాస్ రావు ఇంటికి వెళ్ళి శ్రీనివాసరావు పార్టీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలుపుతూ ఆయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో ఆర్డబ్ల్యూఎస్ జిల్లా నాయకులు సింగరకొండ శ్రీను వాసరావు, దర్శి ఆర్ డబ్ల్యు ఎస్ నాయకులు ఏ బాబు, విజయ్, జె నారాయణ,జి బ్రహ్మయ్య, జె. లోకయ్య, బాబు, పరమేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులలో పారదర్శకత పాటించండి : కందుల నారాయణరెడ్డి





**మార్కాపురం,మే13.అక్షర టైమ్స్:** నియోజకవర్గ ఉపాధి హామీ పథకం అధికారులతో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మంగళవారం మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని జాతీయ ఉపాధి హామీ పథకం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా డ్వామా పిడి , నాలుగు మండలాల ఏపీవోలు, ఈసీలు, టి ఏ లు, సి ఓ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ వాసనల నుండి కొందరు అధికారులు బయటకు రాలేదని తక్షణమే తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని వారికి సూచించారు. డ్వామా ఉద్యోగులు అత్యంత పారదర్శకతతో గ్రామాల్లో పనిచేయాలని , ప్రజలకు సాధ్యమైనంత ఎక్కువ రోజులు పని దినాలు కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పనులలో మార్కాపురం నియోజకవర్గాన్ని జిల్లాలోని మొదటి స్థానం లో ఉండే విధంగా ఉద్యోగులు కృషి చేయాలని వారికి సూచించారు.


## డిమాండ్ల సాధనకు ఈనెల 20న సార్వత్రిక సమ్మె



**ధర్మవరం,మే13.అక్షర టైమ్స్:** మే 20 వ తేదీ సిఐటియు ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే సమ్మెను జయప్రదం కోసం సహకరించాలని సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ధర్మవరం పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్, ఎస్బిఐ బ్యాంకు ధర్మవరం తహశీల్దార్ కి సమ్మె నోటీసులను ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జె వి రమణ ,టి. అయుబ్ ఖాన్, ఎల్. ఆదినారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నామాల నాగార్జున మాట్లాడుతూ ఈనెల 20 వ తారీఖున సిఐటియు ఇతర 10 ప్రజా సంఘాలతో దేశ సార్వత్రిక సమ్మెను జయప్రదం కోసం అన్ని రకాల అధికారులు సహకరించాలని, ముఖ్యంగా నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రవేటీకరణ ఆపాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, బ్యాంకులు, రైల్వే, బిఎస్ఎన్ఎల్, తదితర ప్రధానమైన ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం కాకుండా కాపాడాలని ఇటువంటి ప్రధానమైన డిమాండ్ల సాధనకు ఈనెల 20 తేదీ న జరగబోయే దేశ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని అధికారులకు విన్నవించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ నాయకులు ఆంజనేయులు, వీఆర్ఏ నాయకులు ఆంజనేయులు, ఆదినారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

## శివాపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం 5 మంది కూలీలు మృతి





**పల్నాడు,మే13.అక్షర టైమ్స్(బ్యూరో):** పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గం, వినుకొండ మండలం, శివాపురం గ్రామం వద్ద గుంటూరు - కర్నూలు జాతీయ రహదారిలో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగినది. ఈ ప్రమాదంలో నలుగురు మహిళా కూలీలు డ్రైవర్ మృతి చెందారు. వివరాలలోకి వెళితే ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండలం గడ్డమీద పల్లి గ్రామానికి చెందిన నలుగురు మహిళా కూలీలు నరసరావుపేట వద్ద బొప్పాయి కోతకు బొలెరో పార్సిల్ వాహనంలో వెళుతుండగా శివాపురం గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న కొబ్బరికాయల లోడ్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో మరో ఇద్దరు మహిళ కూలీలను, బొలెరో వాహనం డ్రైవర్ ను వినుకొండ ఆసుపత్రికి తరలించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు.

## డీసీఎంఎస్ చైర్మన్ శాలువాతో సత్కరించిన పంచాయతీ నాయకులు



**వెలిగండ్ల,మే13.అక్షర టైమ్స్:** వెలిగండ్ల మండలం, వెదుల గ్రామానికి చెందిన శ్యామల కాశిరెడ్డి ప్రకాశం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ( డీసీఎంఎస్) చైర్మన్ గా ఎన్నికైనారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం వెలిగండ్ల టిడిపి కార్యాలయంలో కంకణంపాడు పంచాయతీ టిడిపి నాయకులు డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డిని కలిశారు. తదనంతరం శాలువాతో ఆయనను సత్కరించి శుభాకాంక్షలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కంకణంపాడు టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## స్నేహ హస్తం ఆధ్వర్యంలో సంచార మజ్జిగ చలివేంద్రం



**కనిగిరి,మే13.అక్షర టైమ్స్:** కనిగిరి పట్టణంలో ఎండల తీవ్రత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఒక వినూత్న సేవా కార్యక్రమంగా సంచార మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దూర ప్రాంతాలనుండి వచ్చే ప్రయాణికులకు, లారీ, బస్సు, ఆటో డ్రైవర్లకు చల్లటి మజ్జిగను ఉచితంగా అందిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న నేపథ్యంలో డిహైడ్రేషన్ నివారించేందుకు మజ్జిగ వంటి ఆరోగ్యకరమైన పానీయాలు ఎంతో ఉపయుక్తం. ఈ సేవా కార్యక్రమం అభినందనీయం" అని తెలిపారు. స్నేహ హస్తం అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ, "కనిగిరిలో ఉష్ణోగ్రతలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. ఇలాంటి వేళ ప్రయాణికులకు చల్లటి మజ్జిగ అందించడం ద్వారా తాత్కాలిక ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బేబీ రాజ్, మోహన్ కుమార్, అక్బర్ వలి, భాస్కర్, కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ రేపల్లె బ్లడ్ బ్యాంక్ సందర్శన

**బాపట్ల,మే13.అక్షర టైమ్స్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్స్ యార్లగడ్డ దశరథ రామారావు మంగళవారం ఉదయం 11 గంటలకు రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలోని ఆవరణలో ఉన్న రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ని సందర్శించి పనితీరు పరిశీలించి తగు సూచనలు చేసినారు. రాబోయే కాలంలో గౌరవ మంత్రి అనగానే సత్య ప్రసాద్ పూర్తి సహకారంతో మ్యాట్ కో ఫార్మా విరాళంతో కాంపోనెంట్స్ బ్లడ్ బ్యాంక్ చేయటానికి తమ వంతు సహాయ సహకారాలు తెలియజేశారు. రేపల్లె బ్లడ్ బ్యాంక్ పనితీరు బాగుందని ఇంకా బ్లడ్ డొనేషన్లు, ఇష్యులు పెంచుకోవాలని, రేపల్లె బ్లడ్ బ్యాంక్ 10 కె.వి. సోలార్ ప్లాంట్ ని గతంలో రామారావు ఇప్పించినారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కమిటీ మెంబర్లు కరిముల్లా, శ్రీనివాసు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఏఎస్ఐ



**వెలిగండ్ల,మే13 .అక్షర టైమ్స్:** వెలిగండ్ల మండలంలోని మొగులూరు వద్ద మంగళవారం సాయంత్రం ఏఎస్ఐ జిలానీ భాష వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు సంబంధిత అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్లను తప్పక ధరించాలని తెలిపారు. అలాగే వాహనదారుడికి తప్పకుండా లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. ఎవరు కూడా మద్యం తాగి వాహనాలు నడపకూడదు అని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని సూచించారు. తదనంతరం వాహనాలకు సరైన పత్రాలు లేకపోతే జరిమానాలు నిర్వహించబడతాయని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులను నమోదు చేస్తామని ఏఎస్ఐ జిలాని భాష తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేకం





**ధర్మవరం,మే13.అక్షర టైమ్స్:** పట్టణములోని శివానగర్ లో ఈనెల 10వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా దేవాలయ నిర్మాణ వ్యవస్థాపకులు గురు స్వామి పి. జె.విజయ్ కుమార్, కీర్తిశేషులు కలవల నాగరాజు కుటుంబ సభ్యులు, బండ్లపల్లి వెంకట జయప్రకాష్, అయ్యప్ప స్వామి భక్తాదుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగవ రోజు ఉదయము, సాయంత్రము కలసస్థాపనతోపాటు ఆవాహిత దేవత, పురుష సూక్త పునరచ్చరణ, ఉదకశాంతి అయ్యప్ప సహస్రనామార్చన, పూర్ణాహుతి, మంత్రపుష్పము, షాయదివాసము, వేద స్వస్తి తదితర హోమాలు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ అర్చకులు నిర్వహించారు. అత్యంత వైభవంగా జరుగుతున్న ఈ కార్యక్రమాలకు పట్టణ ప్రముఖులతో పాటు, ప్రజలు, అయ్యప్ప మాలధారణ భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు కూడా నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా పవమాన, మహా సుదర్శన హోమాలు నిర్వహించిన తీరు భక్తాదులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తదుపరి కంచి పీఠాధిపతి విరుపాక్షి విద్యారణ్య భారతి స్వామీజీ ఈ కార్యక్రమాల కు ముఖ్యఅతిథిగా విచ్చేసి కలస స్థాపనలో పాల్గొని, దేవాలయ నిర్మాణ విషయంలో తగు మార్గదర్శకాలను, సందేశాలను ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అయ్యప్ప మాల ధారణ భక్తాదులు, దేవాలయ నిర్మాణ వ్యవస్థాపకులు చేస్తున్నటువంటి ఈ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలను కన్నులారా చూసి వారిని అభినందించి తమ ఆశీస్సులను అందజేశారు. హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ చాటాలని, హిందూ ధర్మాన్ని పాటించకపోవడం వల్ల ప్రజలు ఏ విధంగా నష్టపోతారు అన్న విషయాలను కూడా తెలియజేయాలని తెలిపారు. స్వామీజీ వివిధ హోమాలలో, ధ్వజ సంభాస్థాపనలో, విగ్రహ స్థాపనలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ వ్యవస్థాపకులు గురు స్వామి విజయకుమార్, కీర్తిశేషులు కలవల నాగరాజు కుటుంబ సభ్యులు, బండ్లపల్లి వెంకట జయప్రకాష్ తోపాటు అధిక సంఖ్యలో అయ్యప్ప మాలధారణ భక్తాదులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
- రోడ్డు ప్రమాదం దురదృష్టకరం
- బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎరిక్షన్ బాబు





**వినుకొండ,మే13.అక్షర టైమ్స్:** వినుకొండ మండలం, శివాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో యర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లి వాసులు మరణించారన్న వార్త తెలిసుకున్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు హుటాహుటిన వినుకొండ వైద్యశాలకు, ప్రభుత్వ చీఫ్ జీవీ ఆంజనేయులు , ఎరిక్షన్ బాబు , పీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున , ఆర్ టి ఓ మధు లత , టీడీపీ మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు తో కలిసి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా భౌతిక కాయాలను సందర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. దురదృష్ట ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారని తెలిపారు.

# జాతీయ స్థాయి అత్యుత్తమ మార్కులతో సి.బి.యస్.ఇ 10వ తరగతి మరియు 12వ తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం








**కరీంనగర్,మే13.అక్షర టైమ్స్:** సంచలన ఫలితాలకు నిర్వచనం అల్ఫోర్స్ విద్యా సంస్థలని మరియు చక్కటి ప్రణాళికలతో అత్యుత్తమ ఫలితాలను సాధించడం అల్ఫోర్స్కే సాధ్యమవుతుందని సాధ్యమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్ (సి.బి.యస్.ఇ)కి చెందినటువంటి విద్యార్థులు నేడు ప్రకటించిన సి.బి.యస్.ఇ. 10వ తరగతి మరియు 12వ తరగతి ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ హైస్కూల్ ఆరంభం నాటి నుండి జాతీయ స్థాయి మార్కులతో అత్యుత్తమ ఫలితాలను సాధించడమే కాకుండా అగ్రగామిగా నిలుస్తుందని తెలుపుతూ ఈ సంవత్సరం సైతం జాతీయ స్థాయిలో ప్రభావితం చేసే విధంగా మార్కులు సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. ఇప్పటి వరకు ప్రకటింపబడిన వివిధ పరీక్షల ఫలితాల్లో అల్ఫోర్స్ ఉత్తమ స్థానంలో ఉన్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ఆరంభం నాటి నుండి ఘన విజయాల పరంపరను కొనసాగిస్తు తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దిక్సూచిగా నిలుస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం మరింత ఉత్సాహాన్ని పెంపొందించుకొని ఆదర్శనీయంగా కొనసాగుతామని వారు తెలిపారు. 10వ తరగతి ఫలితాలు: 500 మార్కులకు మహమ్మద్ షాజ్నెన్ తబాసుమ్ జాతీయ స్థాయిలో 99.4% తో 497 మార్కులు సాధిండమే కాకుండా జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిల్వడం చాలా చారిత్రాత్మకమని తెలిపారు. ఎం.సుచీత్ రెడ్డి 98.6% తో 493 మార్కులు, జె.సుప్రభ 98.4% తో 492 మార్కులు, ఆర్.వేదిక, టి.హార్షిని, 98.2% తో 491 మార్కులు, డి.హార్షిత్, 489 మార్కులు, బి.ఆకృతి, సిహెచ్ అనీష్ కుమార్, రయానుద్దీన్, 488 మార్కులు, ఎ.నక్షత్ర, పి.శ్రీవర్షిత, కె.నక్షత్ర రెడ్డి 486 మార్కులు, ఎస్. శాలిని, అబ్దుల్ రఫే 484 మార్కులు, డి.వివే డి.వివేక్ 483 మార్కులు, టి. హార్షవర్ధన్, ఇ.ప్రనీత్ రెడ్డి 482 మార్కులు, ఆర్య, కె. విస్వజ , రెడ్డి 481 మార్కులు, రమేసా ఫాతీమా, టి.అభిరామ్ రెడ్డి 480 మార్కులు సాధించి ముందంజలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొని ధీటుగా సమాదానాన్ని ఇవ్వడం చాలా స్ఫూర్తి దాయకమని తెలిపారు.

**12వ తరగతి ఫలితాలు:** 500 మార్కులకు వి.సంజీత రెడ్డి 96.4% తో 482 మార్కులు, ఎన్. అనిరుద్ సాయి 96.4% తో 482 మార్కులు, వి.శశాంక్ రెడ్డి 95.6% తో 478 మార్కులు, జె.వమీకా 94.6% తో 473 మార్కులు, జె.వమీకా 94.6% తో 473 మార్కులు, వి.శశాంక్ రెడ్డి 95.6% తో 478 మార్కులు, ఇ.మృనాలిని 94.6% తో 473 మార్కులు, అబ్దుల్ హాక్ 92.2% తో 461 మార్కులు, టి.సాయి విఘ్నేశ్ 92.2% తో 461 మార్కులు, డి.శ్రీహాన్ కౌశిక్, 92% తో 460 మార్కులు, ఎన్. మైత్రేయి 91.2% తో 456 మార్కులుసాదించి అత్యుత్తమ స్థానంలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొని ధీటుగా నిలిచారని తెలిపారు. స్ఫూర్తిదాయకంగా విద్యార్థులు 10వ తరగతిలో అత్యధిక సంఖ్యలో 90% మార్కులు సాధించారని మరియు 12వ తరగతి ఫలితాల్లో 13 మంది విద్యార్థులు 90% మార్కులు సాధించడం చాలా చారిత్రాత్మ విజయమని కొనియాడారు. ఆరంభం నాటి నుండి ఘన విజయాల పరంపర కొనసాగింపుకు అహర్నిషలు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి, సహాకారం అదిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ విజయాలను మరింత ఉత్సాహంతో పెంపొందిచి దిక్యూచిగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శాతవాహన వర్శిటీలో 'లా కాలేజీ'కి బార్ కౌన్సిల్ ఆమోదం



ఈ విద్యా సంవత్సరం నుండే అడ్మిషన్లు షురూ..

**కరీంనగర్,మే13.అక్షర టైమ్స్:** ఫలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి గతంలో న్యాయశాఖ మంత్రిని కలిసిన బండి సంజయ్ కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో లా కాలేజీ (న్యాయ కళాశాల) మంజూరు కోసం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన కృషి ఫలించింది. లా కళాశాల అనుమతికి లా కళాశాల అనుమతికి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఈ విద్యా సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. 120 మంది విద్యార్థులతో(రెండు సెక్షన్లు) ఎల్ఎల్ బి కోర్సు ప్రారంభం కానుంది. శాతవాహన వర్శిటీలో లా కళాశాల మంజూరు చేయాలని కోరుతూ వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ గతంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ఈ నేపథ్యంలో గత నెల మొదటి వారంలో ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, మాజీ మేయర్ సునీల్ రావును వెంటబెట్టుకుని బండి సంజయ్ న్యూఢిల్లీలోని కేంద్ర న్యాయశాఖ మంత్రిత్వ కార్యాలయానికి వెళ్లారు. సంబంధిత శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ ను కలిసి లా కాలేజీని మంజూరు చేయడంతోపాటు ఈ ఏడాది నుండే అడ్మిషన్లు ప్రారంభమయ్యేలా చూడాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. మొత్తం 120 మందితో (రెండు సెక్షన్లతో కలిపి) లా కాలేజీని నడిపేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విషయంపై వర్చువల్ గా శాతవాహన వర్శిటీని వర్చువల్ గా తనఖీ చేయడంతోపాటు వివరణలతో కూడిన నివేదిక కోరిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా బండి సంజయ్ గుర్తు చేశారు. బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు వివరణాత్మక నివేదికను పంపినట్లు తెలిపారు. బండి సంజయ్ వినతికి సానుకూలంగా స్పందించిన అర్జున్ మేఘ్వాల్ అతి త్వరలోనే శాతవాహన వర్శిటీకి అనుబంధంగా తొందరలో లా కాలేజీకి అనుమతి ఇవ్వడంతోపాటు వచ్చే విద్యా సంవత్సరం(2005-26) హామీ ఇచ్చారు. న్యాయశాఖ మంత్రి ఇచ్చిన మాట ప్రకారం లా కాలేజీ అనుమతికి ఆమోదం తెలపడంతోపాటు వచ్చే విద్యా సంవత్సరం నుండే ఎల్ ఎల్ బీ కోర్సును ప్రారంభానికి అనుమతి ఇవ్వడం గమనార్హం. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ తోపాటు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కృతజ్ఞతలు తెలిపారు.

## కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రోగులకు రొట్టెలు,పాలు,పండ్లు పంపిణీ



**గోకవరం,మే13.అక్షర టైమ్స్:** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా ఏడాదిన్నర నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను కంబాల శ్రీనివాసరావు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా అయన సిబ్బంది రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదు అనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనజా, రామసేన సిబ్బంది వీరబాబు, రాము, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్ లో ర్యాంక్ సాధించిన గుర్రం అఖిలాకు సన్మానం

- విద్యార్థులు చక్కగా చదువుకుని తల్లిదండ్రులతో పాటు గ్రామానికి కూడా మంచి పేరు తీసుకురావాలి

- మాజీ జెడ్పిటిసి బానోతు కొండ



**బోనకల్,మే13.అక్షర టైమ్స్:** బోనకల్ మండల కేంద్రానికి చెందిన గుర్రం అఖిల కు ఎంసెట్ లో 20 వేలు ర్యాంక్ సాధించడంతో బోనకల్ మండలం మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మంగళవారం అఖిల ఇంటికెళ్లి శాలువా కప్పి బహుమతిని అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబంలో పుట్టిన అఖిలాకు ఇంత మంచి ర్యాంకు రావడం నిజంగా గర్వకారణం అని చదువుకోవడానికి సరైన ఆర్థిక పరిస్థితి లేకున్నా కష్టపడి పట్టుదలతో ర్యాంకు సాధించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. రాబోయే రోజుల్లో ఉన్నత చదువులు కోసం ఏమైనా ఆర్థిక అవసరం ఉంటే సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని కొండ తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివినప్పుడే తల్లిదండ్రులకు సంతోషాన్ని కలిగించడమే కాకుండా గ్రామంలో ఆ కుటుంబానికి గౌరవప్రదమైన గౌరవం దక్కుతుందని, విద్యార్థుల భవిష్యత్తు కూడా బంగారు బాట అవుతుందని ఆయన తెలిపారు. అఖిల ఉన్నత చదువులు చదివి చాలా గొప్ప స్థాయికి వచ్చి వారి తల్లిదండ్రులతో పాటు పుట్టిన గ్రామానికి కూడా మంచి పేరు తీసుకురావాలని కొండ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంతోటి రవి ప్రసాద్, లక్ష్మి , అంతటి ఆదినారాయణ, మాజీ ఎంపీటీసీ మంద హైమావతి, తెల్లూరి రమేష్, అంతటి అంజయ్య, పవన్, మనోజ్ కుమార్ , ఇరుగు పుల్లారావు , ఎర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మోక్ష నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలలో ఎం.పి.అవినాష్ రెడ్డి మరియు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి




**కమలాపురం,మే13.అక్షర టైమ్స్:** కమలాపురం మండల పరిధిలోని రామాపురం గ్రామంలో మోక్ష నారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో ఎంపి అవినాష్ రెడ్డి.పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ ప్రధాన అర్చకులు ఘనాపాటి, ఆలయ చైర్మన్ సాయినాథ్ శర్మ.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ఎం.పి వేదపండితుల వేద ఆశీర్వాదాలతో అవినాష్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన ఆలయ చైర్మన్ సత్య సాయినాథ్ శర్మ. తనయుడు మణికంఠ శర్మ.నిత్య కల్యాణ మండపంలో ఆలయ విశిష్టతను ఎంపి కి వివరించిన ఆలయ చైర్మన్ సత్య సాయినాథ్ శర్మ.పాల్గొన్న రెడ్యం వెంకటసుబ్బారెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఏఎంసీ చైర్మన్ నీ పరామర్శించిన జడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ




**కొయ్యలగూడెం,మే13.అక్షర టైమ్స్:** ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం బయన్నగూడెం గ్రామంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు ని ఇటీవల గుండె సంబంధిత శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఏఎంసీ మాజీ చైర్మన్ మరియు చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు పారేపల్లి రామారావు ని బయ్యన్నగూడెంలోని వారి నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి గంట పద్మశ్రీ ప్రసాద్ వారి వెంట మండల అధికారులు, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం కోసం అమరులైన జవాన్లకు నివాళులు అర్పిస్తూ..

తుని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..





**తుని,మే13.అక్షర టైమ్స్:** కాకినాడ జిల్లా తుని పట్టణంలో... ఆపరేషన్ సింధులో దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన వీర సైనికులకు నివాళికటిస్తూ... యుద్ధం వస్తే సిద్ధంగా ఉన్న మన జవాన్లకు మద్దతుగా రాజా గ్రౌండ్ నుండి ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది... ముందుగా అమర జవాన్లకు నివాళులర్పించి... రాజా గ్రౌండ్ నుండి ధనలక్ష్మీ జ్యువెలర్స్... గొల్ల అప్పారావు సెంటర్... శ్రీరామ థియేటర్ సెంటర్ ల మీదుగా తిరిగి రాజా గ్రౌండ్ కు చేరుకోవడం జరిగింది... ఈ ర్యాలీలో తుని లో ఉన్న అన్ని స్వచ్ఛంద సంస్థలను, దేశం పట్ల ప్రేమ కలిగిన ప్రతి బాధ్యతగల పౌరులను భాగం చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు సి.హెచ్. మంగరాజు, కార్యదర్శి ఎన్. వీర్రాజు, ట్రెజరర్ కే కిషోర్ రెడ్డి మరియు ఇతర రోటరీ సభ్యులు, రోట్రాక్ట్ సభ్యులు, ప్రముఖ డాక్టర్లు, న్యాయవాదులు, సమాజ సేవకులు, ఇతర స్వచ్ఛంద సంస్థల సభ్యులు, మహిళలు, విద్యార్థులు, దేశాభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# సీబీఎస్సీ పది ఫలితాలలో సెయింట్ జార్జ్ విద్యార్థుల ప్రభంజనం






**కరీంనగర్,మే13.అక్షర టైమ్స్:** కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సీబీఎస్సీ) విద్యార్థులు మంగళవారం రోజున ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి పాఠశాల కీర్తిని ఇనుమడింపజేశారు. ఈ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అర్హాన్ (486/500), నేహశ్రీ (477/500) మరియు హన్సిక్ (475/500) మార్కులతో మొదటి మూడు స్థానాలలో నిలిచారు, తెలుగులో యమున 100/100 మార్కులు మరియు అర్హాన్ సైన్స్ లో 100/100 మార్కులతో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సెయింట్ జార్జ్-సీబీఎస్సీ మరియు పారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ 100% ఫలితాలు సాధించినందుకు అధ్యాపక బృందం మరియు ప్రిన్సిపాల్ ను అభినందించారు.

## శాతవాహన విశ్వవిద్యాలయంలో మూడేళ్ల లా డిగ్రీ కి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం




**కరీంనగర్,మే13.అక్షర టైమ్స్:** కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయంలో మూడు సంవత్సరాల బాచిలర్ ఆఫ్ లా డిగ్రీ (న్యాయ కళాశాల) అనుమతుల కొరకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకి అప్లై చేసుకోగా, మూడేళ్ల లా డిగ్రీకి అనుమతులు లభించడం జరిగిందని 2025-26 అకాడమిక్ ఇయర్ నుండి తరగతులు ప్రారంభం అవుతాయని, కొత్త కోర్సుల మౌలిక ఏర్పాటు లో విశ్వవిద్యాలయం ముందుకు సాగుతుందని దీనికి తోడ్పాటు అందించిన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయకుమార్ కి మరియు కేంద్ర చట్ట,న్యాయశాఖ మంత్రి శ్రీ అర్జున్ రామ్ మేఘ్వాల్ కి శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజా సంబంధాల అధికారి శాతవాహన విశ్వ విద్యాలయం.

## బాలల హక్కుల రక్షణ, పోక్సో చట్టం గురించి అవగాహన కార్యక్రమం

- చట్టాల గురించి అందరూ అవగాహన కలిగి ఉండాలి


- దువ్వూరు 2 మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత



**దువ్వూరు,మే13.అక్షర టైమ్స్:** రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ తరపున కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగా మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో దువ్వూరు టు మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత ఆధ్వర్యంలో కిషోరి బాలికలకు, మహిళలకు బాలల హక్కుల రక్షణ మరియు ఫోక్సొ చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే బాలల హక్కులు, బాలల చట్టాలు,బాలికల ఉన్నత విద్యపై పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మరియు ఫోక్సొ చట్టం గురించి సవివరంగా వివరించడం జరిగింది. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఇవి అనేక అనర్థాలకు దారితీస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త లు కవిత, రూహ, కిషోరీ బాలికలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నారాయణమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన

నియోజకవర్గ బూత్ కన్వీనర్ ల సమన్వయ కర్త రమణారెడ్డి




**బద్వేల్,మే13.అక్షర టైమ్స్:** బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని మడకవారిపల్లె గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగం సుబ్బారెడ్డి తల్లి నారాయణమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహం కు వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించిన నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి , మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, రఘురాం రెడ్డి , వెంకటసుబ్బారెడ్డి వైయస్సార్ పార్టీ కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీ - అమరవీరులకు నివాళులు




**పోరుమామిళ్ల,మే13.అక్షర టైమ్స్:** పోరుమామిళ్ల లో ఆపరేషన్ సిందూర్ విజయోత్సవ ర్యాలీ మరియు భారత్ - పాకిస్తాన్ కు జరిగిన యుద్ధంలో అమరులైన భారత్ వీర జవాన్లకు నివాళులు అర్పించడం జరిగింది. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు పోరుమామిళ్లలో పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ఆర్టీసీ బస్టాండు వరకు శాంతియుత ర్యాలీని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎనమల సుధాకర్ నాయుడు జాతీయ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుండి కాలినడకన ఆర్టీసీ బస్టాండ్ వరకు దేశభక్తి నినాదాలతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ అధికారులు జవాన్లు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మానవ హక్కుల సంఘాలు, డాక్టర్స్, సత్య సాయి ధ్యాన మండలి, ఆర్యవైశ్య సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పెన్షనర్స్ అసోషియేషన్, అంగన్వాడీ అధికారులు మరియు సిబ్బంది, పురప్రముఖులు, ప్రజలు దేశభక్తితో పాల్గొని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన ఇద్దరి వీర నారీమణులకు నీరాజనాలు పలికారు. అనంతరం దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు.

# కగార్‌పై కొత్త ప్రతిపాదనలు



‘ఆపరేషన్ కగార్’ కాల్పుల విరమణను కోరుతూ మావోయిస్టు పార్టీ ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి చేసిన ప్రతిపాదనకు భిన్నంగా ఇప్పుడు కొన్ని కొత్త ప్రతిపాదనలు ముందుకువచ్చాయి. ‘శాంతి చర్చల కో ఆర్డినేషన్ కమిటీ’ పేరిట వచ్చిన ఆ ప్రతిపాదనలో గమనార్హమైన విశేషం ఒకటున్నది. శాంతిచర్చలు జరగవలసింది తమకు, ప్రభుత్వానికి మధ్య అన్నది మావోయిస్టుల వైఖరి కాగా, వారితో మాత్రమే కాదని, ఆదివాసీలతో, పౌరహక్కుల వారితో కూడానని ఈ కమిటీ కోరుతున్నది. ఈ మాటల అర్థ తాత్పర్యాల్లోకి వెళ్తే మనకు అనేకం కన్పిస్తాయి. ఆ చర్చలోకి వెళ్లేముందు కొన్ని మాటలు చెప్పుకోవాలి. కమిటీ వారు తమ లేఖను కేంద్ర ప్రభుత్వానికి గాక కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు రాశారు. కాల్పుల విరమణ కోసం కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని, ఈ విషయం ‘ఇండియా’ కూటమిలోని పార్టీల దృష్టికి కూడా తీసుకువెళ్లాలని కోరారు. ఈ మేరకు ఖర్గే ఏమి చేయగలరో వేచి చూడవలసి ఉంటుంది. కమిటీ లేఖలో కాల్పుల విరమణ, శాంతి చర్చల ప్రస్తావనలు మాత్రమే లేవు. ‘దశాబ్దాలుగా ఆ ప్రాంతాల్లో కొనసాగుతున్న దోపిడీ, భూముల స్వాధీనం, ప్రజా సమస్యల పట్ల వ్యవస్థల నిర్లక్ష్యం, తదితర కారణాల వల్ల ఈ విపత్కర పరిస్థితి తలెత్తటం’ అనే ముఖ్యమైన మాట ఉన్నది. అదేవిధంగా, ‘ఆదివాసీల రాజ్యాంగ హక్కుల కోసం పోరాడుతూ జైలుపాలైన ఆదివాసీ నేతలు, ఇతర హక్కుల నేతల’ గురించి కూడా పేర్కొన్నారు. నక్సలిజం విషయం ఆషామాషీ వ్యవహారం కాదు. అందుకు గల కారణాలు, చరిత్ర చాలా ఉన్నాయి. అది తేలికగా తేలేది కాదు. కేవలం కాల్పులు, వాటి విరమణలకు పరిమితమైనది కాదు. ఇదంతా రాయటం ఎందుకంటే, ఆదివాసీ ప్రాంతాల్లో ‘దశాబ్దాలుగా’ జరుగుతున్నదంటున్న దానిలో ఆరంభ పాత్ర, దీర్ఘకాలపు పాత్ర మల్లికార్జున ఖర్గే పార్టీది. అందువల్ల కమిటీ వారు సమస్యను ఆ పార్టీ దృష్టికి తీసుకుపోరాదని అనటం లేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర తప్పదు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఒకవైపు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కాల్పుల విరమణకు ప్రయత్నిస్తూనే, మరొకవైపు అసలు నక్సలిజానికి కారణాలు? తాము పాలించిన దశాబ్దాల కాలంలో వాటి పరిష్కారానికి చేసిన ప్రయత్నాలు? వాటి నికర ఫలితాలు? ఆ ఉద్యమం అణచివేతకు స్వయంగా తాము తీసుకున్న చర్యలు ‘ఆపరేషన్ కగార్’కు ఏ విధంగా భిన్నమైనవి? నక్సలిజం సమస్య పరిష్కారానికి తమతో పాటు తమ ‘ఇండియా’ కూటమి మిత్రుల సమగ్రమైన విధానం ఏమిటి? దానిని తాము పాలిస్తున్న రాష్ట్రాలలో అమలుపరచగలరా? ఒకవేళ భవిష్యత్తులో కేంద్రంలో అధికారానికి వచ్చినట్టయితే ఆ విధానం కొనసాగించగలరా? ప్రస్తుతానికి మోదీ ప్రభుత్వానికి ఆ కోణం నుంచి చేయగల ప్రతిపాదనలేమిటి? అనేవి కూడా చర్చించి ఒక విధానం రూపొందించి, ఆదివాసీలకు, తక్కిన దేశానికి వివరించటం అవసరం. అప్పుడు, కాంగ్రెస్ పార్టీ వెనుకటి రికార్డు ఎట్లున్నా, భవిష్యత్తు గురించి, వారి విధానాలపై, నిజాయితీపై దేశం చర్చించి అర్థం చేసుకునేందుకు, వారిని నమ్మాలో లేదో తేల్చుకునేందుకు వీలు కలుగుతుంది. లేనట్టయితే, ఏఐసీసీ అధ్యక్షుడు అనేకానేక ఇతర విషయాలలో వలెనే ఈ కమిటీ అంశంలో నూ కేంద్ర ప్రభుత్వానికి ఒక మొక్కుబడి లేఖ రా సి చేతులు దులుపుకోవటం అవుతుంది. ఇంత కూ కమిటీ వారు ఆయనకు నేరుగా కాక బహిరంగ లేఖ రాసినందున, అది ఆయన పట్టించుకునేది లేనిదీ తెలియదు. లేక, కమిటీ వారు ఆ లేఖ ను తనకు నేరుగా కూడా పంపుతారేమో తెలియ దు. అదెట్లా జరిగినా, పైన అనుకున్నట్టు, కాంగ్రెస్ నాయకత్వం ప్రభుత్వ నాయకత్వానికి లేఖ రాస్తూనే, పైన పేర్కొన్న విధానపరమైన స్పష్టతలు ఇవ్వటం అవసరం. లేనట్టయితే, తాము రాష్ట్రాల లో, కేంద్రంలో పాలించిన ప్రతిసారీ ఆదివాసీల పీడన, అణచివేత కొనసాగినట్టు, మున్ముందు కూ డా ఆ పనిచేయబోరన్న కనీసపు ఆశాభావమైనా ఆదివాసీలకు, తక్కిన సమాజానికి కలుగబోదు. కాల్పుల విరమణ, శాంతి చర్చల ప్రయత్నాలలో కొట్టవచ్చినట్టు కనిపిస్తున్న కొరత ఒకటున్నది. ఇందులో స్వయంగా ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖుల పేర్లు కనిపించటం లేదు. వారి కోసం కృషిచేసే మైదాన ప్రాంతాల వారు మాత్రం అనేకులున్నారు. ప్రస్తుత కో ఆర్డినేషన్ కమిటీ ఆదివాసీ గ్రూపులు, ఆదివాసీ నేతలు అంటూ మాట్లాడటం బాగున్నది గాని, ఆ లేఖ సంతకందార్లలో ఆదివాసీలు కనిపించరు. ఇతరత్రా స్వయంగా ఆదివాసీలు కొన్ని చిన్న బృందాలుగా ఏర్పడి ఈ చర్చలలో పాల్గొంటున్నారు. అది ఆహ్వానించదగినది. కానీ, అవి ప్రాచుర్యం లేని చిన్న గ్రూపులు అయినందున ఎవరి దృష్టికి రావటం లేదు. మావోయిస్టు పార్టీ తనదే సర్వాధిపత్యం అనుకుంటుంది గనుక, ఆదివాసీలను అనుచరులుగా మాత్రమే చూస్తుంది గనుక, తమ అనుబంధ పౌరహక్కుల సంస్థలలోనూ వారిని ముందుకు తీసుకురాకపోవటాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ, మైదాన ప్రాంత మేధావులు కూడా ప్రస్తుత కో ఆర్డినేషన్ కమిటీ తరహాలో వారికి చోటు కల్పించరు కాల్పుల విరమణ, శాంతి చర్చల ప్రయత్నాలలో కొట్టవచ్చినట్టు కనిపిస్తున్న కొరత ఒకటున్నది. ఇందులో స్వయంగా ఆదివాసీ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖుల పేర్లు కనిపించటం లేదు. మరొక స్థాయిలో మాట్లాడాలంటే, ఆదివాసీ సమాజాలకు చెందిన ప్రజాప్రతినిధులు, విద్యావంతులు, ఎంతో కొంత సంపన్నులు అయినవారి సంఖ్య తక్కువేమీ కాదు. నక్సలిజం, దాని అణచివేతలు మొదలై సాగుతున్న ఐదున్నర దశాబ్దాల కాలంలో తమ సమాజాన్ని కాపాడుకునేందుకు వారు చేసినదేమిటనేది వేరే విషాద చరిత్ర. అదే స్థితి ‘ఆపరేషన్ కగార్’ సందర్భంలోనూ కనిపిస్తున్నది. ఎప్పుడూ వినిపించని ఆదివాసుల గొంతు ఇప్పుడూ వినిపించటం లేదు. ఎవరూ వినిపించనివ్వటం లేదు. అందరికీ వారు ఒక ఇంధనం మాత్రమే. ఇంతకూ మావోయిస్టు పార్టీ కాల్పుల విరమణను కోరుతున్నది ఎందుకోసం? ప్రస్తుతం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నందున ఈ గండం గడిచి గట్టెక్కేందుకా లేక, ఒకవేళ మోదీ ప్రభుత్వం నిజంగానే కాల్పులు విరమించి చర్చలకు ఆహ్వానిస్తే భవిష్యత్తుకు సంబంధించి అజెండా ఏమైనా ఉన్నదా? తమ అజెండా రాజ్యాంగపరమైన పరిపాలన, సంస్కరణల పరిధిలో ఉండి అందుకు ప్రభుత్వం అంగీకరిస్తే ఉద్యమ విరమణగా ముగుస్తుందా? ఆయుధాలను వదలటమవుతుందా? ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆయుధాలకు తావులేదన్న వాదన ప్రభుత్వం నుంచి వస్తే ఏం చేస్తారు? అట్లాగాక, తమ అజెండాలో ప్రస్తుత రాజ్యాంగాన్నీ, వ్యవస్థనూ అంగీకరించబోము, కనుక ఆయుధ విరమణ ఉండదు, కాల్పుల విరమణ మాత్రమే అన్నది అజెండా అవుతుందా? ప్రస్తుతం తమ వైపు నుంచి ఆరు నెలలు ప్రకటించింది కాల్పుల విరమణే గాని ఆయుధాలు పక్కనపెట్టడం కాదు, విసర్జించటమూ కాదు. అటువంటి స్థితిలో, ప్రస్తుతం పూర్తి పైచేయిగా ఉన్న ప్రభుత్వం కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరిస్తుందసలు? పోరాట విరమణ జరుగదు, కాల్పుల విరమణ మాత్రమే అంటే అమిత్ షా ఒప్పుకొంటారా? రాజ్యాంగం, చట్టాల అమలు గురించి మాట్లాడటం ఒక పరిధి విషయం. అది ఎవరు ఎంతైనా మాట్లాడవచ్చు. కానీ రాజ్యాంగాన్ని, వ్యవస్థను నిరాకరించటమనే సిద్ధాంతం మౌలికంగా భిన్నమైనది. ఆ విషయమై ఏమి మాట్లాడుతారు? మేము నిరాకరిస్తాము, మీరు మాత్రం కట్టుబడండి అంటూ చేసే సూత్రీకరణలు మేధోపరంగా బాగానే ఉంటాయి. కాని వారే అనే ‘బూర్జువా, దోపిడీ వ్యవస్థ’ అందుకు అంగీకరిస్తుందనుకోవటం, ఆ ప్రకారం రకరకాల చతురమైన తార్కిక వాదనలు చేయటం పూర్తి అవాస్తవికమైన బలహీనత. ముందు కాల్పులు విరమించండి, రాజ్యాంగ విషయాలు, ఇతర విషయాలు తర్వాత కూర్చుని మాట్లాడుకోవచ్చుననటం తమ అమాయకత్వమైనా కావాలి, హోంమంత్రి అమిత్ షా అమాయకుడని భావించటమైనా కావాలి. పైగా ప్రభుత్వంతో తాము సమాన స్కంధ స్థితిలో ఉన్నామనే అవాస్తవిక, స్వీయ భ్రమాత్మక ధోరణి కూడా మావోయిస్టుల ప్రకటనలలో కనిపిస్తున్నది. అటువంటి టేబుల్ కేంద్రం– నాగాల చర్చల వంటి సందర్భాలలో చూశాం. రాజశేఖరరెడ్డి ప్రభుత్వ కాలంలో చూశాం. ప్రస్తుతం పరిస్థితి మోదీ పాలనలో పలు విధాలుగా మారింది. పార్టీ కూడా అనేక విధాలుగా బలహీనపడింది. కనుక సమాన స్కంధత లేదు. మరొకవైపు ఆదివాసీల సమస్య తీవ్రత మారలేదు. వారి సమస్యలు, పార్టీ వైఫల్యాలు, కేంద్రం తీవ్ర వైఖరి అనే మూడింటి మధ్య చిక్కుకొని ఆదివాసీలు అనునిత్యం బలవుతున్నారు. వ్యవస్థకు బలి కావటం ఒకటైతే, కనీసం ఇటీవలి సంవత్సరాల విఫల ఉద్యమానికి బలి కావటం మరొకటిగా ఉంది. కో ఆర్డినేషన్ కమిటీ తన లేఖలో, ఆదివాసీలను చర్చల్లో భాగస్వాములు చేయాలనే ప్రతిపాదనను తెచ్చి మంచిపని చేసింది. కాల్పుల విరమణ ఒక కోణమైతే, అంతకన్న అనేక రెట్లు ముఖ్యంగా, ఆదివాసీలు సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్యులు, వారికోసం కృషిచేస్తున్న మైదాన ప్రాంతాల ప్రముఖులూ మావోయిస్టు పార్టీకి సమాంతరంగా సమస్యలపై విడిగా ఒక అజెండాను, ఒక ఉమ్మడి బలమైన వేదికను రూపొందించుకొని గరిష్ఠ స్థాయిలో సాధించుకునేందుకు ప్రయత్నించగలిగితే ఉపయోగం ఉండగలదు. నక్సలైట్ ఉద్యమం ఒక దశ వరకు తన పోరాటాల ఒత్తిడితో ప్రభుత్వాల నుంచి ప్రజల కోసం ప్రత్యక్షంగా, పరోక్షంగా తగినన్ని సాధించిన మాట నిజం. కానీ, వివిధ కారణాల వల్ల ఆ దశ గడిచిపోయిందని గుర్తించాలి.

# సిందూర్ నిలిపివేతపై సందేహాలెన్నో




పహల్గాం ఉగ్రదాడి తర్వాత.. ఆ ఉగ్రదాడికి కారణమైన, ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలను పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పే ఉద్దేశంతో ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ దేశ ప్రజల్లో ఎన్నో ఆశలను రేకెత్తించింది. ఉగ్రవాదులందరినీ మట్టుబెడతారని, తద్వారా పహల్గాంలో అమరులైన అమాయక పర్యాటకుల ఆత్మ శాంతిస్తుందని, ఉగ్ర స్థావరాలకు అడ్డాగా మారిన పాకిస్థాన్ నుంచి ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ స్వాధీనం చేసుకుంటుందని, తద్వారా భవిష్యత్తులో ఇక అక్కడి నుంచి ఉగ్రవాదుల చొరబాట్లు ఉండవని ప్రజలు భావించారు. సింధూ నది నీళ్లను ఆపివేసిన తర్వాత పాక్ కరువు కోరల్లో చిక్కుకొని కాళ్ల బేరానికి వస్తుందనే ప్రచారాలనూ దేశ ప్రజలు విశ్వసించారు. 1971లో బంగ్లా ఏర్పాటు చేసినట్టు బలుచిస్థాన్ ఏర్పాటువరకు మోదీ ప్రభుత్వం వెనుకడుగు వేయదని గాఢంగా నమ్మారు. దేశాన్నేలిన గత ప్రభుత్వాలు, పార్టీల చేతికానితనం వల్లె పాకిస్థాన్ రెచ్చిపోతుందని, నెహ్రూ తప్పిదం వల్లనే కశ్మీర్ సమస్య ఏర్పడిందని, ఇప్పుడు మోదీ పాక్‌కు బుద్ధి చెప్తాడని బీజేపీ ప్రచారం చేసింది. దానితో పాటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈసారి మోదీ కోసమైనా భారత్‌కు మద్దతు పలుకుతారని ప్రజలు నమ్మారు. అందుకే ఆపరేషన్ సిందూర్‌కు దేశ ప్రజలు మద్దతు తెలిపారు. ప్రతిపక్షాలు సైతం తమ రాజకీయ విభేదాలు, సైద్ధాంతిక వైరుధ్యాలను పక్కనబెట్టి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచాయి. వరల్డ్ బ్యాంక్ (ఐఎంఎఫ్) మన అభ్యంతరాన్ని పెడచెవిన పెట్టి పాక్‌కు అప్పు ఇవ్వడం ద్వారా ముందే సంకేతాలిచ్చింది. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం దౌత్యపరంగా విఫలమైంది. ఇక ఆపరేషన్ సిందూ ర్ జరిగిన మూడు రోజులు ఇస్లామాబాద్, కరాచీ, లాహోర్, ఫైసలాబాద్, గుజర్న్‌వాలా, పెశావర్, క్వెట్ట, రావల్పిండి, సియాల్‌కోట్, సర్గోద, బహావల్‌పూర్ వంటి పాక్‌లోని ప్రధాన పట్టణాలు మన సైన్యం చేసిన దాడులతో అతలాకుతలమయ్యా యి. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, ఎయిర్ బేస్ లులంచ్ ప్యాడ్‌లు అన్ని ధ్వంసమయ్యాయి. మన దేశం ఇన్ని విజయాలు సాధించిన తర్వాత అమెరికా ఒత్తిడితో కాల్పుల విరమణకు ఒప్పుకోవడం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఏ శాంతి ఒప్పందం లేకుండా, ఉగ్రవాదులను అప్పగించకుండానే కాల్పుల విరమణకు ఎందుకు ఒప్పుకున్నారో దేశ ప్రజలకు ప్రధాని మోదీ చెప్పాలి. పక్కలో బల్లెం లాంటి పాకిస్థాన్ పీక పిసికే ఒక సువర్ణావకాశాన్ని అమెరికా ఒత్తిడికి తలొగ్గి మాత్రమే వదులుకున్నామా? అనేది దేశ ప్రజల ముం దున్న అతిపెద్ద ప్రశ్న. 1971లో కూడా పాకిస్థాన్‌కు మద్దతుగా దాడి చేస్తామని అమెరికా బెదిరించింది. ఆ బెదిరింపులను లెక్కచేయని ఇందిరా గాంధీ పాకిస్థాన్‌ను రెండు ముక్కలు చేయడాన్ని జనం ఇప్పుడు గుర్తు కు తెచ్చుకుంటున్నారు. ఈ కాల్పుల విరమ ణ కూడా మన దేశ ప్రధాని కాకుండా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో ప్రకటించడం యావత్ దేశానికే అవమానకరంగా ఉన్నది. ఆధునిక యుగంలో యుద్ధం ఎలా ఉన్నా దౌత్యనీతి, రాజనీతి ద్వారా మాత్రమే శత్రువును మన కాళ్ల దగ్గరికి తీసుకురాగలమని, ప్రజలను మతపరమైన భావోద్వేగాల కు గురిచేసి ఓట్లు దండుకున్నంత సులువుగా ప్రపంచ దేశాలు మనకు అండగా ఉంచుకోలేమని గుర్తెరగాలి. అంతేకాకుండా అమెరికా లాంటి దేశాలు తమ దేశ ప్రయోజనాలు, వ్యాపార ప్రయోజనాలకే పెద్దపీట వేస్తాయి కానీ, ఆలింగనాలకు మిత్రులైపోయి మనకు సహకరిస్తాయనుకోవడం అవివేకమే అవుతుంది. చరిత్రలో మనకంటే ముందు దేశా న్నేలిన ప్రధానులు, ప్రభుత్వాలు కూడా అప్పటి కాలమాన, దేశ అంతర్గత, అంతర్జాతీయ పరిస్థితులను బట్టి నిర్ణయాలు తీసుకున్నారు తప్ప బీజేపీ ప్రచారం చేసినట్టు వారికి ధైర్యం లేక కాదు, రాజనీతిజ్ఞత తెలువక కాదు. గత ప్రభుత్వాలను నిందించడం సులువే కానీ, ప్రభుత్వంలో ఉండి సంక్షోభాలు ఏర్పడినప్పుడు దేశాన్ని విజయం వైపు నడిపించడం అంత సులువు కాదన్న విషయాన్ని బీజేపీ నాయకులు, శ్రేణులు ఇకనైనా గమనించాలి. ఆపరేషన్ సిందూర్ విషయంలో అమెరికా జోక్యానికి అవకాశం ఇచ్చి మన దేశ అంతర్గత సమస్య అయిన కశ్మీర్ విషయంలో ఇతర దేశాలకు అవకాశం ఇచ్చినట్టయింది.

# రణ విరమణ ఎందుకు?



‘ఒక్క సుముహూర్తాన ఉప్పొంగి భరతోర్వి’ అన్నట్టుగా దేశం యావత్తు ఒకే మహదావేశమై పేనుకొని, మన సైన్యం శత్రు నిర్మూలనానికి సమస్త శస్త్రాస్త్రాలతో సమరోత్సాహంతో పూనుకొని అప్రతిహతంగా సాగిపోతుంటే హఠాత్తుగా విరమణ ఏమిటి? అమెరికా మధ్యవర్తిత్వమా? కాల్పుల విరమ ణా? తెల్లవార్లూ జరిపిన మధ్యవర్తిత్వంలో ఉభయపక్షాలు ఒప్పుకున్నాయట. ఇదీ అధ్యక్షుడు ట్రంప్ సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించిన మాట. ఈ మాట జాతి యావత్తునూ అవాక్కయ్యేలా చేసింది. ఇంతకూ కాల్పుల విరమణకు భారత్ ఎందుకు అంగీరించింది? దేశ ప్రజల్లో తీవ్ర తర్జన భర్జన. పహల్గాం ఉగ్ర ఘాతుకంతో సహనాన్ని కోల్పోయి న దేశం ‘సమరమే’ అని గర్జించింది. నేలరాలిన సిందూరం సాక్షిగా సైన్యం తుపానులా చెలరేగి శత్రు శిబిరాలను నిర్జించింది. ఇదొక చరిత్రాత్మకమైన సం దర్భం. భారత్ చర్యకు ఇంతకన్నా సానుకూల స్పం దన మరెన్నడూ రాదు. ఏ దేశమైనా తనకు పైచేయి గా ఉన్న తరుణంలో రణ విరమణకు సిద్ధమవుతుందా? అనేది దేశ ప్రజలను వేధిస్తున్న ఒక మహా ప్రశ్న. దేశమంతా ఒక్కతాటి మీదికి వచ్చి ఉన్మాదులను దునుమాడాలని, మరోసారి ఉగ్రవాదం తలెత్తకుండా కూకటివేళ్లతో సహా పెకిలించి వెయ్యమని ఆదేశించింది, ఆకాంక్షించింది. అదే సమయంలో శత్రుదేశమైన పాకిస్థాన్ కవ్వింపు కారణంగా సరిహద్దుల్లో ఘర్షణలు జరుగుతున్నాయి. ఇందులో ఒకదానిని మరొక దానినుంచి వేరుచేసి చూడటం సాధ్యం కాదనే ప్రజలు భావిస్తున్నారు. కకావికలమైపోయి శత్రువు అటూ ఇటూ పరుగులు తీస్తున్న సమయం ఇది. ఇంతకూ శత్రువులో పరివర్తన వచ్చిందా? మళ్లీ తన గడ్డ మీద ఉగ్రమూకలను పెంచిపోషించబోనని ఒప్పుకొన్నదా? తను చేసిన తప్పులకు అడ్డంగా దొరికిపోయినా శత్రువులో మార్పు రాలేదు. పైగా ఆ ధోరణి వీడను అని చాటి చెప్తున్న సందర్భం. అందుకు భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదుల అంత్యక్రియలకు పాక్ సైనికాధికారులు హాజరుకావడమే ఒక పెద్ద నిదర్శనం. శత్రువు మారలేదు. కథ కంచికి చేరలేదు. కానీ, ఇంతలో కాల్పుల విరమణా? అసలు ఈ అమెరికా మధ్యవర్తిత్వం అనేది ఎక్కడినుంచి వచ్చింది? సైన్యానికి చర్యలు తీసుకోవడంలో స్వేచ్ఛ ఇచ్చినట్టుగా కేంద్రం పదే పదే ప్రకటించిం ది. ఇప్పుడు సైనిక చర్య లక్ష్యసాధన దిశగా దూసుకుపోతుంటే హఠాత్తుగా కాల్పుల విరమణ అంటూ దానికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఏమొచ్చిం ది? ఇలాంటి సందర్భాల్లో ఇజ్రాయెల్ లాంటి మరే ఇతర దేశమైనా ఇందుకు ఒప్పుకొంటుందా? అనేది ఆలోచించాల్సిన విషయం. పైచేయి సాధించడానికి అవకాశం వచ్చిన ప్రతీసారి ఏదోరకంగా బయటి శక్తులు అడ్డుపడి కాల్పుల విరమణో, మరోటో తెరమీదికి తెచ్చి మొత్తం వ్యవహారాన్ని ఒక కొలిక్కి రాకుండా మురగబెడుతున్నాయనే విసుగు దేశంలో ఎప్పటినుంచో ఉన్నది. ఈసారి మరీ దారుణం ఏమిటంటే ట్రంప్ మనకు ‘కామన్ సెన్స్’ ఉందని కితాబిచ్చి మరీ భారత్, పాక్‌లను ఒకే గాటన కట్టడం! ప్రస్తుతం సైనికాధికారుల (డీజీఎంవో) స్థాయిలో కాల్పుల విరమణకు సంబంధించిన విధివిధానాల గురించిన చర్చలు జరుగుతున్నట్టుగా వార్తలు వెలుగుతున్నాయి. ఇవి సైనిక కార్యాచరణకే పరిమితం. కానీ, రాజకీయ లక్ష్యం అనేది ఒకటి ఉంటుంది. అంటే, ఈ సైనిక చర్య ప్రారంభించడానికి వెనుక గల భారతదేశపు ఆకాంక్ష మాటేమిటనేది ఎవరూ మరిచిపోరాదు. నిజమే, కశ్మీర్ అనేది దీర్ఘకాలికమైన వ్యవహారమే. కానీ, ఆపరేషన్ సిందూర్‌కు తక్షణ కారణం పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలు పన్నిన పహల్గాం కుట్రే కదా! అవి మొత్తంగా ధ్వంసమైనట్టుగా, అదే సమయంలో పాకిస్థాన్ ఇంకెప్పుడూ ఉగ్రవాదులను పెంచి పోషించబోనని హామీ ఇచ్చినట్టుగా ఎక్కడైనా సూచనలు కనిపించాయా అంటే అవేమీ లేవు. ఇవాళ భారత ప్రజల మనసులను వేధిస్తున్న సంగతి ఇదే. కేంద్ర ప్రభుత్వం అమెరికా మధ్యవర్తిగా వచ్చినంత మాత్రాన ఎందుకు ఒప్పుకోవాలి? తనకున్న పైచేయి పరిస్థితిని ఎందుకు వదులుకోవాలి? అనేది ఇక్కడ కీలక విషయంగా నిలిచింది. భారత్‌లో సైన్యాన్ని నడిపించేది ఎప్పటికైనా పౌర నాయకత్వమే. కాకపోతే ఆ పౌర నాయకత్వం సైన్యాన్ని ప్రయోగించినందుకు ఆశించిన ఫలితాన్ని పొందిందా? చరిత్రలో ఇలాంటి అవకాశాలు కొన్నిసార్లే లభిస్తాయి. వాటిని ఎలా అందిపుచ్చుకున్నామనేది నాయకత్వ ప్రతిభకు గీటురాయి గా ఉంటుంది. ఈ నేపథ్యంలో కనీసం పాక్ నుంచి విస్పష్టమైన హామీలైనా పొందామా అనేది ప్రస్తుత నేపథ్యంలో ప్రశ్నార్థకమైపోయింది.‘ఒక్క సుముహూర్తాన ఉప్పొంగి భరతోర్వి’ అన్నట్టుగా దేశం యావత్తు ఒకే మహదావేశమై పేనుకొని, మన సైన్యం శత్రు నిర్మూలనానికి సమస్త శస్త్రాస్త్రాలతో సమరోత్సాహంతో పూనుకొని అప్రతిహతంగా సాగిపోతుంటే హఠాత్తుగా విరమణ ఏమిటి? అమెరికా మధ్యవర్తిత్వమా? కాల్పుల విరమ ణా? తెల్లవార్లూ జరిపిన మధ్యవర్తిత్వంలో ఉభయపక్షాలు ఒప్పుకున్నాయట. ఇదీ అధ్యక్షుడు ట్రంప్ సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించిన మాట. ఈ మాట జాతి యావత్తునూ అవాక్కయ్యేలా చేసింది. ఇంతకూ కాల్పుల విరమణకు భారత్ ఎందుకు అంగీరించింది? దేశ ప్రజల్లో తీవ్ర తర్జన భర్జన. పహల్గాం ఉగ్ర ఘాతుకంతో సహనాన్ని కోల్పోయి న దేశం ‘సమరమే’ అని గర్జించింది. నేలరాలిన సిందూరం సాక్షిగా సైన్యం తుపానులా చెలరేగి శత్రు శిబిరాలను నిర్జించింది. ఇదొక చరిత్రాత్మకమైన సం దర్భం. భారత్ చర్యకు ఇంతకన్నా సానుకూల స్పం దన మరెన్నడూ రాదు. ఏ దేశమైనా తనకు పైచేయి గా ఉన్న తరుణంలో రణ విరమణకు సిద్ధమవుతుందా? అనేది దేశ ప్రజలను వేధిస్తున్న ఒక మహా ప్రశ్న. దేశమంతా ఒక్కతాటి మీదికి వచ్చి ఉన్మాదులను దునుమాడాలని, మరోసారి ఉగ్రవాదం తలెత్తకుండా కూకటివేళ్లతో సహా పెకిలించి వెయ్యమని ఆదేశించింది, ఆకాంక్షించింది. అదే సమయంలో శత్రుదేశమైన పాకిస్థాన్ కవ్వింపు కారణంగా సరిహద్దుల్లో ఘర్షణలు జరుగుతున్నాయి౹

# వంచన సరికాదు!



2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అలవికానీ హామీలు ఇచ్చింది. వాటిలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో చేయించిన వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రధానమైనది. ఇందులో రుణమాఫీ, రైతు భరోసా, క్వింటాల్ వడ్లకు రూ.500 బోనస్ వంటివి ఎన్నో ఉన్నాయి. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలం పూర్తయినా ఈ హామీలు అమలుకు నోచుకోకపోవడమే విడ్డూరం. రుణమాఫీ వంటి హామీని అమలు చేశామని గొప్పలకు పోతున్న కాంగ్రెస్ పార్టీ దాని అమలు కోసం తెచ్చిన జీవోలో మాత్రం పారదర్శకతను పాతర పెట్టింది. ఆ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం సేద్యం చేసిన రైతులందరికీ పట్టాదారు పాసు పుస్తకం ఆధారంగా రూ.2 లక్షల రుణమాఫీ అందాలి. కానీ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలో రేషన్‌కార్డు లేకపోయినా, కుటుంబంలో ఒక చిరుద్యోగి ఉన్నా, పింఛన్‌దారున్నా రుణమాఫీ వర్తించదని ప్రభుత్వం విడుదల చేసిన జీవో సారాంశం. ఇలాంటి అర్థం పర్థం లేని నిబంధనల అమలు పేరుతో చాలామంది రైతులకు రుణమాఫీ అమలు కాలేదు. కొంతమందికి మాఫీ అయినా అది పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం శోచనీయం. అంతేకాదు, రుణమాఫీ జాబితాలో అవకతవకలు చోటుచేసుకోవడంతో, తర్వాత ఆ జాబితాను వెబ్‌సైట్ నుంచి తొలగించారు. అయితే, రాష్ట్ర రైతాంగం ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందనే ఆశతో ఎదురుచూడటం కారణంగా ఇటు రుణమాఫీ కాక, అటు వడ్డీలు, అపరాధ వడ్డీలు కలిసి ఇప్పుడు రుణం తడిసి మోపెడైంది. ఇదిలా ఉంటే రూ.2 లక్షలకు పైగా ఉన్న రైతులు నిబంధనల ఉచ్చులో చిక్కుకున్నారు. మాఫీ కాని ఈ రైతులు దాదాపు 25 శాతం ఉంటారు. కొన్ని గ్రామాల్లో ఆ శాతం ఇంకొంచెం ఎక్కువగానే ఉన్నది. ఎన్నికల ప్రచారంలో భాగం గా అటు రాహుల్‌గాంధీ, ఇటు రేవంత్ రెడ్డి వంటి కాంగ్రెస్ పెద్దల వాగ్దానాలను నమ్మి అప్పు చెల్లించని, అప్పు తెచ్చుకున్న రైతులకు వడ్డీలు, అపరాధ వడ్డీలు వెరసి భారమవుతున్నాయి. వారి పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. ఖరీఫ్ సీజన్‌లో రైతుబంధు రాకపోయినా, కనీసం రుణమాఫీ అయినా వస్తుందని ఎంతోమంది రైతులు ఆశపడ్డారు. అందుకే రైతు భరోసా రూ.15 వేలు అని చెప్పి, రూ.12 వేలకు కుదించి అమలుచేసినా రైతులు రుణమాఫీని దృష్టిలో పెట్టుకొని పెద్దగా ఇబ్బంది పడలేదు. కానీ, రేవంత్ ప్రభుత్వం మూడున్నర ఎకరాల లోపున్న రైతులకే ఇప్పటివరకు భరోసా వేయడం ఆక్షేపణీయం. రైతు భరోసా సేద్యం లేని భూములకు తొలగించినా ఫర్వాలేదు? కానీ, వ్యవసాయ, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా అనేకమంది రైతులకు రైతుభరోసా అందడం లేదు. ఒక సర్వే నెంబర్ బ్లాక్ చేస్తే కొన్నిచోట్ల ఆ సర్వే నెంబర్‌లోని సేద్యం చేసే మొత్తం భూమికి రైతు భరోసా అందలేదు. గతంలో రైతుబంధు పడిన ప్రతీసారి సంబంధిత రైతు ఫోన్‌కు ప్రభు త్వం తరఫున మెసేజ్ వచ్చేది. ఇప్పుడలాంటి పరిస్థితే లేదు. దీంతో ప్రభుత్వం, అధికారుల మధ్య సమన్వయం లోపం ఏమైనా ఉన్నదేమోనన్న అనుమానాలు రైతుల్లో రేకెత్తుతున్నాయి. ఇక రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది కౌలు రైతులను రైతు భరోసాలో ఎక్కడా పరిగణనలోకి తీసుకోలేదు. ఇక ధరణి వెబ్‌సైట్‌లో దొర్లిన తప్పులను సరిదిద్దడమనే అంశం ప్రధానమైనది. ఈ విషయంలో రెవెన్యూ శాఖ అనేక సమావేశాలు పెట్టి రైతుల నుంచి చాలా సమాచారం సేకరించింది. ఒక కమిటీ కూడా వేసి నివేదిక తీసుకున్నది. ఎప్పుడో, నిజాం కాలం నాడు ఇచ్చిన సర్వే నెంబర్లనే ఆధునిక ప్రభుత్వాలు వాడుతూ వచ్చాయి. అవే సర్వే నెంబర్లకు అక్షరాలు, అంకెలు, బై నెంబర్లను ఇచ్చి కాలం వెళ్లదీస్తున్నారే తప్ప సమగ్ర సర్వే జరిపి కొత్త నెంబర్లు ఇవ్వలేదు.

## బర్లమడుగు గ్రామం నందు రెండు పూరీలు దగ్ధం

**ఆర్థిక సహాయం అందించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు**





**కుక్కునూరు,మే13.అక్షర టైమ్స్:** స్థానిక కుక్కునూరు మండలం బర్లమడుగు గ్రామంలో అనుకోకుండా మంటలు చెలరేగి రేసు రాజులు, సోయం బుల్లెమ్మ అనే ఇద్దరి ఇల్లు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేసి సమాచారం తెలియపరిచారు. వెంటనే హుటా హుటేనా ఫైర్ సిబ్బంది వచ్చి మంటను అర్పి వేయడం జరిగింది. అయినా కూడా ఉపయోగం లేకుండా సామాన్లు మొత్తం కాలిపోయి కట్టుబట్టలతో బయటకు రావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కుక్కునూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు, కుక్కునూరు ఎమ్మార్వో రమేష్ బాబు, కుక్కునూరు టిడిపి నాయకులు మరియు వింజరం పంచాయతీ టిడిపి నాయకుల సమక్షంలో అక్కడ చేరుకొని బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి 20 కేజీల బియ్యం, కూరగాయలు, 2000 రూపాయలను, ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుక్కునూరు ఉప సర్పంచ్ పిచ్చుక రాజు ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రమణ రాజు , పులి శ్రీను, వింజరం పంచాయతీ నాయకులు నకెరకంటి భాస్కర్ రావు, రాయి ప్రసాద్, గుర్రం ఉదయ్,బొంతు వెంకటేశ్వర్లు, మాగంటి ప్రసాద్ , ఏపూరి రవి , సంపత్ , కొండపల్లి శ్రీను, కంటే రాంబాబు , ఏపూరి రామయ్య , గుర్రం సందీప్, చల్లకోటి వినోద్ , మాగంటి శేఖర్ , నకెరకంటి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బారీ మెజారిటీతో ఎన్నికైన గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ గాడిద రాంబాబు






**కుక్కునూరు,మే13.అక్షర టైమ్స్:** ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం గణపవరం గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ గా గాడిద రాంబాబును గణపవరం ప్రజలు బారీ మెజారిటీతో ఎన్నుకోవడం జరిగింది. కుక్కునూరు మండలం టిడిపి మండల అధ్యక్షుడు ములిసెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు నిర్వహించి గ్రామపంచాయతీ ప్రెసిడెంట్లను ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా గణపవరం గ్రామం పంచాయతీ ప్రెసిడెంట్ గా గాడిద రాంబాబును ఎంపిక చేయడం జరిగింది. ఉప అధ్యక్షుడు ఘంటసాల పుల్లయ్య ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుక్కునూరు టిడిపి మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగు మరియు పిచ్చుక రాజు వెంకన్నబాబు,కోటగిరి సత్యనారాయణ,,వెంకట రమణ,యాలంకి వెంకటరత్నం,ఘంటసాల పుల్లయ్య, రాయిని అజయ్,గాడిద వెంకన్నబాబు,మరియు తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం బాపనమ్మ జాతర మహెూత్సవంలో పాల్గొన్న కంబాల

**జాతర ఉత్సవాలకు 15 వేలు, కళాకారులకు 15 వేలు రూపాయలు విరాళం**



**గోకవరం,మే13.అక్షర టైమ్స్:** గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామ దేవత చిన్న బాపనమ్మ అమ్మవారి జాతర మహెూత్సవాలు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ జాతర ఉత్సవాల్లో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయనకు కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలకు15 వేలు, కళాకారులకు 15 వేలు రూపాయలు, మొత్తం 30 వేలు రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మన ధర్మాన్ని రక్షించుకోవడం కోసం, హిందువులందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. హిందువుల్లో చైతన్యం తీసుకురావడం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. హిందువులపై దాడులు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. తాను రాజకీయాల్లోకి సంపాదించుకోవడం కోసం రాలేదని, ప్రజలకు మరింత సేవ చేయడానికి రాజకీయాలు అడుగు పెట్టడం జరిగిందన్నారు. ఎవరు చేయని విధంగా సొంత డబ్బులు ఖర్చు పెట్టి ప్రజలకు సేవ చేస్తున్నానన్నారు. వచ్చే ఏడాది బాపనమ్మ వారి జాతర మరింత ఘనంగా నిర్వహించడానికి సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గోకవరం మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, పచ్చారి నరసింహమూర్తి, బత్తిన వీరాంజనేయులు, బత్తుల శ్రీనివాస్, దాసరి ధర్మరాజు, పసల గణేష్, దేశాల నరేష్, ఉంగరాల మణిరత్నం, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేరులో పాకిస్తాన్ రుచిలో హిందూస్తాన్ కరాచీ హల్వా మన దేశంలో ఎలా అడుగు పెట్టిందో తెలుసా



భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ ప్రతి సంతోషకరమైన సందర్భంలోనూ స్వీట్లు తింటారు. పాకిస్తాన్, భారతదేశం మధ్య యుద్ధం లాంటి పరిస్థితి ఉన్న ఈ సమయంలో ఒక స్వీట్ చాలా వైరల్ అవుతోంది. ఈ స్వీట్ పేరు కరాచీ హల్వా. కరాచీ హల్వాకు భారతదేశంతో ఎలాంటి సంబంధం ఉందో తెలుసుకుందాం. భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక స్థానం ఉంది. రకరకాల స్వీట్స్ ఉన్నాయి. ఎటువంటి సందర్భంలోనైనా స్వీట్స్ కు ప్రత్యేక స్థానం ఉంది. కొంతమందికి ఆహారం తిన్న తర్వాత కూడా స్వీట్లు తినాలని కోరుకుంటారు. పండగలు, పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు వాటి సందర్భాల్లో ఇళ్లలో స్వీట్లు తప్పనిసరి. మన దేశంలో ప్రతి రాష్ట్రం, ప్రతి నగరం దాని సొంత ప్రత్యేకమైన స్వీట్లను కలిగి ఉంది. ఈ స్వీట్స్ భిన్నమైన రుచితో పాటు వాటి వెనుక కొన్ని ఆసక్తికరమైన కథలు కూడా ఉన్నాయి. అలాంటి ఒక తీపి వంటకం కరాచీ హల్వా.

ఆ పేరు వినగానే ప్రజల మనసులో మెదిలే మొదటి ప్రశ్న ఏమిటంటే.. ఈ స్వీట్ పాకిస్తాన్‌లోని కరాచీ నుంచి వచ్చిందా అని అవును.. ఈ స్వీట్ పాకిస్తాన్ నుంచి భారతదేశానికి వచ్చింది. కరాచీ హల్వా చరిత్ర ఎంత ఆసక్తికరంగా ఉంటుందో.. భారతదేశంతో దాని సంబంధం కూడా అంతే ప్రత్యేకమైనది. ఈ స్వీట్ రంగు రంగులుగా జెల్లీలా ఉంటుంది. అంతేకాదు ఇది చాలా రుచికరంగా ఉంటుంది. ఈ రోజు మనం కరాచీ హల్వా అంటే ఏమిటి? దాని చరిత్ర ఏమిటి? భారతదేశంతో దీని ప్రత్యేక సంబంధం ఏమిటి అనే విషయాలను తెలుసుకుందాం. దీనితో పాటు.. ఈ కరాచీ హల్వాకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలిస్తే ఎవరైనా సరే 'వావ్' అని అంటారు.

**కరాచీ హల్వా అంటే ఏమిటి?**

కరాచీ హల్వాను మొక్కజొన్న పిండి, చక్కెర, నెయ్యి, డ్రై ఫ్రూట్స్ తో తయారు చేస్తారు. దీని ఆకృతి జెల్లీ లా ఉంటుంది. ఇది ఎరుపు, పసుపు , ఆకుపచ్చ రంగులలో తయారవుతుంది. ఈ హల్వా జీవిత కాలం సుదీర్ఘం అని చెప్పవచ్చు. ఈ స్వీట్‌ను 6 నెలల వరకు కూడా నిల్వ చేసుకోవచ్చు.

**దక్షిణ భారత దేశంలోని ఈ హిల్స్ స్టేషన్స్ ను ఒక్కసారైనా చూడాల్సిందే**

భారతదేశంతో కరాచీ హల్వాకు ఎటువంటి సంబంధం అంటే కరాచీ హల్వా పాకిస్తాన్ సంప్రదాయ తీపి పదార్థం. అయితే భారతదేశంలో కూడా దీనికి ప్రముఖ స్థానం ఉంది. కరాచీ హల్వాను భారతదేశంలో బాంబే హల్వా అని పిలుస్తారు. దీని పేరు వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది. నిజానికి ఈ హల్వాను కరాచీ నగరానికి చెందిన ఆయ కా హల్వాయ్ కుటుంబం భారతదేశానికి తీసుకువచ్చింది. దీనిని నేడు చందు హల్వాయ్ కరాచీ హల్వా అని పిలుస్తారు. దేశ విభజన తర్వాత చందు హల్వాయ్ ఈ హల్వాను ముంబైలో అమ్మడం ప్రారంభించాడు. క్రమంగా ఈ స్వీట్ ముంబై ద్వారా దేశంలోని ఇతర రాష్ట్రాలకు వ్యాపించింది. నేడు స్వీట్ స్టాల్స్ లో హల్వా అమ్మకాలు సర్వ సాధారణం.

**కరాచీ హల్వా గురించి ఆసక్తికరమైన విషయాలు**

పేరులో పాకిస్తాన్.. కానీ రుచిలో హిందూస్తాన్: ఈ మిఠాయికి కరాచీ పేరు పెట్టి ఉండవచ్చు, కానీ నేడు ఈ స్వీట్ భారతదేశంలోనే అధికంగా తయారు అవుతుంది. ఎక్కువ మంది దీనిని ఇష్టపడుతున్నారు. ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది: ఈ స్వీట్ కి మరింత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దీనిని దాదాపు 6 నెలల పాటు నిల్వ చేసి తినవచ్చు. అందుకే ప్రయాణా సమయంలో దీన్ని తీసుకెళ్లడం చాలా సాధారణం. కార్న్‌ఫ్లోర్ మ్యాజిక్: హల్వాను సుజీ రవ్వ, శనగ పిండి లేదా గోధుమ పిండి, మైదా పిండితో తయారు చేస్తారు. అయితే ఈ కరాచీ హల్వా తయారీకి కార్న్‌ఫ్లోర్‌ను ఉపయోగిస్తారు. కరాచీ హల్వా ఆకృతి: కరాచీ హల్వా ఇతర హల్వాల కంటే చాలా భిన్నంగా ఉంటుంది. ఈ హల్వా ఆకృతి జెల్లీ లాంటిది. పారదర్శకంగా ఉంటుంది. అదే సమయంలో దీనిని చదరపు ఆకారంలో కట్ చేస్తారు.

# పరీక్షల్లో ఎప్పుడూ అమ్మాయిలే టాపర్స్‌గా ఎందుకు ఉంటారో తెలుసా? అసలు సీక్రెట్ ఇదే





ప్రశ్నపత్రం, పరీక్షకు కేటాయించిన సమయం అందరు విద్యార్థులకు ఒకేలా ఉన్నప్పటికీ, పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలు.. అబ్బాయిల కంటే ఎందుకు ముందంజలో ఉంటున్నారనే సందేహం చాలా మందికి వచ్చే ఉంటుంది. అమ్మాయిలు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి, ఫలితాల్లో అబ్బాయిల కంటే మెరుగ్గా రాణించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పరీక్ష.. ఈ పేరు వినగానే విద్యార్థులకు ఆకలి, నిద్ర వెంటనే దూరమైపోతాయి. %బూాజ,ాఖజ% పరీక్షలు రాసిన చాలా మంది విద్యార్థుల అనుభవం ఇలాగే ఉంటుంది. ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బాలికలు అత్యధికంగా ఉత్తీర్ణులయ్యారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన బాలుర శాతం కంటే బాలికల శాతం అధికంగా ఉంది.నిజానికి, ఈ ఒక్క ఏడాదే కాదు.. ప్రతి సంవత్సరం ఇలాగే అమ్మాయిలు మంచి ఫలితాలతో అబ్బాయిలను అధిగమించడం గమనార్హం. దీనిని బట్టి చూస్తుంటే.. అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువ ప్రిపేర్ అయి మెరుగైన మార్కులు సాధించడంలో విజయం సాధిస్తున్నారనేది కాదనలేని సత్యం. ప్రశ్నపత్రం, పరీక్షకు కేటాయించిన సమయం అందరు విద్యార్థులకు ఒకేలా ఉన్నప్పటికీ, పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలు.. అబ్బాయిల కంటే ఎందుకు ముందంజలో ఉంటున్నారనే సందేహం చాలా మందికి వచ్చే ఉంటుంది. అమ్మాయిలు పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి, ఫలితాల్లో అబ్బాయిల కంటే మెరుగ్గా రాణించడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. అమ్మాయిలు అబ్బాయిల కంటే బాగా చదువుతారు. వారు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు. ముఖ్యంగా పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్దీ వారి పూర్తి దృష్టి చదువుపైనే ఉంటుంది. అమ్మాయిలు తక్కువ మార్కులు వస్తే లేదా ఫెయిల్ అయితే ఇతరులు తమ గురించి ఏమనుకుంటారో అని ఆందోళన చెందుతారు. బాగా చదువుకుని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. అందుకే అమ్మాయిలు ఎంత కష్టం వచ్చినా కష్టపడి చదివి, మంచి మార్కులు తెచ్చుకుని పరీక్షల్లో రాణిస్తారు. మరోవైపు తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకూడదని అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువగా భావిస్తారట. స్కోరు తక్కువగా ఉంటే, తమ తల్లిదండ్రులు కూడా అందరూ అడిగే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఈ కారణాలన్నింటి వల్ల చదువులో అబ్బాయిల కంటే అమ్మాయిలే ముందుంటున్నారు. దీనిని బట్టి చూస్తే అమ్మాయిల ఆలోచన ధోరణి కారణంగానే వారు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి దోహదం చేస్తుందని చెప్పవచ్చు.

# మీకూ రాత్రిళ్లు పదేపదే మెలకువ వస్తుందా ఈ అలవాటు ఎంత డేంజరో తెలుసా



ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం వల్ల.. మన ఆరోగ్యానికి రాత్రి నిద్ర చాలా ముఖ్యం. మంచి నిద్ర మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. కానీ ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం కూడా ఒక సాధారణ సమస్యగా మారింది. ఇలాంటి కారణాల వల్ల శరీరానికి అవసరమైన నిద్ర లభించదు. ఇవన్నీ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడానికి ఈ కింది అలవాట్లే కారణమని నిపుణులు అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. మన శరీరానికి మంచి ఆహారం, వ్యాయామంతో పాటు, మంచి నిద్ర కూడా చాలా ముఖ్యం. సరైన నిద్ర కారణంగానే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుంది. మన మెదడు సరిగ్గా పనిచేయడానికి నిద్ర కూడా అవసరం. మీరు సరిగ్గా నిద్రపోకపోతే అది మీ శరీరం, మనస్సుపై ప్రభావం చూపుతుంది. ఈ రకమైన అభ్యాసం అనేక రకాల వ్యాధులకు దారితీస్తుంది. వీటిలో గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, మెదడు సంబంధిత వ్యాధులు, అలాగే అల్జీమర్స్, చిత్తవైకల్యం, ఆందోళన, నిరాశ వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. వీటన్నింటినీ నివారించడానికి రాత్రిపూట నిద్రపోవడం చాలా అవసరం.

**సరిగ్గా నిద్రపోకపోవడానికి ప్రధాన కారణాలు**

రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోవడానికి నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటి కారణం టీవీ, మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ఎక్కువగా చూడటం, రెండవది మొబైల్ వాడటం లేదా రాత్రి పొద్దుపోయే వరకు ల్యాప్‌టాప్‌లలో పనిచేయడం. మూడవది పడుకునే ముందు నీరు లేదా ఇతర ద్రవాలు తాగడం వల్ల కూడా నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఈ రకమైన అలవాట్ల వల్ల, మీరు రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్ళవలసి వస్తుంది. ఇలాంటి సదర్భంలో బాగా నిద్ర పట్టదు. అదనంగా రాత్రిపూట ఎక్కువగా తినడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. నాల్గవది శరీరంలో విటమిన్ డి లేకపోవడం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోకపోవడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. ఇంకా నిద్రలేమి, స్లీప్ అప్నియా, రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ వంటి నిద్ర సంబంధిత పరిస్థితులు కూడా నిద్రలేమికి ముఖ్యమైన కారణాలు.

**ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!**

**రాత్రి బాగా నిద్రపోవాలంటే ఏం చేయాలి?**

మీకు ఏవైనా నిద్ర సంబంధిత రుగ్మతలు ఉంటే కొన్ని విషయాలపై శ్రద్ధ వహించాలి. పడుకునే గంట ముందు మీ మొబైల్, ల్యాప్‌టాప్‌ను దూరంగా ఉంచాలి. రాత్రిపూట ఎక్కువగా తినడం మానుకోవాలి. పడుకునే ముందు నీరు లేదా ద్రవ ఆహారం తీసుకోవడం మానుకోవాలి. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కొనే అలవాటును పొందడానికి ప్రయత్నించాలి. మీ దినచర్యలో వ్యాయామాన్ని చేర్చుకోవడం మర్చిపోకూడదు. సాయంత్రం 4 గంటల తర్వాత టీ, కాఫీలకు వీడ్కోలు చెప్పాలి. ఈ చిట్కాలను సరిగ్గా పాటిస్తే బాగా నిద్ర వస్తుంది.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# ఈ టీ అందరికీ మంచిది కాదట ఎవరికి పడదో ఎందుకు తాగకూడదో ఇప్పుడే తెలుసుకోండి



పుల్లటి వాటితో పడని వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి నిమ్మకాయ, పుల్లటి రుచులు పడవు. తిన్న వెంటనే చర్మం ఎర్రగా అవ్వడం, పొడిబారడం, ఊపిరి తీసుకోవడంలో కష్టం కలగడం లాంటివి జరగవచ్చు. ఇది అలెర్జీ అని గుర్తుపెట్టుకోవాలి. అలాంటి వాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఒంట్లో సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎసిడిటీతో బాధపడుతున్నవారు.. పొట్టలో మంట ఎక్కువగా ఉండేవాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఆ మంట ఇంకా ఎక్కువయ్యే ఛాన్స్ ఉంది. దానివల్ల జిడ్డుగా అనిపించడం, బాగోలేనట్టు ఉండటం లాంటి ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు పొట్టలో మంటను పెంచుతుంది. పళ్లు బలహీనంగా ఉన్నవాళ్లు ఈ టీ తాగకూడదు. నిమ్మరసంలో ఉండే పులుపు నిమ్మకాయ టీలో కూడా ఉంటుంది. దాని ఎఫెక్ట్ నేరుగా పళ్ల మీద ఉండే పొర (ఎనామిల్) మీద పడుతుంది. దీనివల్ల పళ్లు బలహీనంగా అవ్వడం, తియ్యటివి, చల్లటివి తింటే నొప్పి రావడం లాంటి సమస్యలు వస్తాయి. ముందే పళ్లు బాగోలేకపోతే ఈ టీ తాగడం వల్ల ఈ సమస్యలు ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవాళ్లు ఇది తాగితే మంచిది కాదు. నిమ్మకాయ టీలో ఉండే టైరమైన్ అనే పదార్థం కొందరికి మైగ్రేన్ తలనొప్పి వచ్చేలా చేస్తుంది. మైగ్రేన్ ఉన్నవాళ్లు ఇది తాగితే తలనొప్పి ఎక్కువ అవుతుంది. దానివల్ల రోజు చేసే పనుల్లో కూడా ఇబ్బంది వస్తుంది. పేగులో పుండ్లు (అల్సర్లు) ఉన్నవాళ్లు నిమ్మకాయ టీ తాగితే మంట, నొప్పి ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు ఆ పుండ్లను బాగా ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల మరింత అసౌకర్యం కలగవచ్చు. కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. నిమ్మకాయ టీలో ఉండే ఆక్సలేట్ అనే పదార్థం కిడ్నీలో మళ్లీ రాళ్లు వచ్చేలా చేయొచ్చు. ఇప్పటికే రాళ్ల సమస్య ఉన్నవారికి ఇది తీవ్రమైన సమస్యలకూ దారితీయొచ్చు. వ్యర్థాల ఉత్పత్తి శరీరంలో పెరిగి అవి బయటికి వెళ్ళకుండా నిలిచిపోవచ్చు. గర్భిణీ స్త్రీలకు అంత మంచిది కాదు. గర్భంతో ఉన్నప్పుడు ఒంట్లో చాలా మార్పులు వస్తాయి. అప్పుడు కొన్ని తింటే బాగోదు. నిమ్మకాయ టీ అలాంటి వాటిలో ఒకటి. ఇది అజీర్ణం, కీళ్ల నొప్పులు, వాంతులు లాంటి సమస్యలు తెస్తుంది. అందుకే గర్భిణులు డాక్టర్ సలహా తీసుకోకుండా ఈ టీని తాగకూడదు. నిద్ర పట్టని వాళ్లకు ఇది అంత మంచిది కాదు. నిమ్మకాయ టీ తాగిన తర్వాత నిద్ర సరిగ్గా రాకపోవచ్చు. దానిలో ఉండే కొన్ని పదార్థాలు నిద్రకు ఇబ్బంది కలిగిస్తాయి. ముఖ్యంగా రాత్రిపూట తాగితే మంచి నిద్ర రాదు. దీర్ఘకాలంగా చూస్తే ఇది మానసిక అలసటకు దారి తీస్తుంది. ఆరోగ్యం కోసం తాగే నిమ్మకాయ టీ కొన్నిసార్లు మంచిది కాదు. పైన చెప్పిన సమస్యలు ఉన్నవాళ్లు తప్పకుండా డాక్టర్ ను సంప్రదించి ఈ టీని తాగాలి.

# రోజూ ఉదయాన్నే గిన్నెడు దానిమ్మ గింజలు తింటే మీ ఆయుష్షు రెట్టింపు



ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో దానిమ్మ ముఖ్యమైనది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత.. దానిమ్మ ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత ఆరోగ్యకరమైన, పోషకమైన పండ్లలో ఒకటిగా పరిగణిస్తారు. ప్రతిరోజూ గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. దీనిలోని ఫైబర్, పోషకాలు గుండె ఆరోగ్యం, వాపు, జీర్ణక్రియపై సానుకూల ప్రభావాలను చూపుతాయి. దానిమ్మపండు పేగులకు మంచి ఆహారం. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లను దూరంగా ఉంచుతుంది. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల ఇది చర్మంపై ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులకు ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ముఖ్యంగా దానిమ్మపండ్లలో ప్యూనికాలాజిన్లు, ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్ నష్టం, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దానిమ్మలోని పాలీఫెనాల్స్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. వాపును తగ్గిస్తాయి.కణాలను దెబ్బతినకుండా కాపాడుతాయి. దానిమ్మ రసం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. దానిమ్మపండు కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడం, రక్తపోటును తగ్గించడం, ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా నిరోధించడం ద్వారా గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. అందుకే ఆహారంలో విటమిన్లు సి, కె, పొటాషియం, డైటరీ ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలను తీసుకోవడం చాలా అవసరం. రోజూ ఉదయం పూట గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే.. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ మంచి జీర్ణక్రియకు దోహదం చేస్తుంది. ఇది మలబద్ధకానికి కూడా మంచి నివారణ.

# వేసవి నుంచి ఉపశమనం కోసం దక్షిణ భారత దేశంలోని ఈ హిల్స్ స్టేషన్స్ బెస్ట్ ఎంపిక



దక్షిణ భారతదేశంలో వేసవిలో ఉష్ణోగ్రత గణనీయంగా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో ప్రజలు సెలవు దినాలలో ఎక్కడికైనా వెళ్ళాలనుకుంటారు. వేడి నుండి ఉపశమనం పొందడంతో పాటు మీ బడ్జెట్‌లోనే ప్రయాణించగల అనేక ప్రదేశాలు ఉన్నాయని మీకు తెలుసా. ఈ రోజు దక్షిణ భారతదేశంలోని 5 బడ్జెట్ ఫ్రెండ్లీ హిల్ స్టేషన్ల గురించి తెలుసుకుందాం వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి. దీంతో పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్లడానికి ఇదే ఉత్తమ అవకాశమని తల్లిదండ్రులు భావిస్తారు. వేసవి కాలంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి హిమాచల్, కాశ్మీర్ , ఉత్తరాఖండ్ వంటి ప్రదేశాలకు వెళతారు. ఈ ప్రదేశాలు పర్వతాలతో నిండి ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. దీంతో ఇక్కడ వేడి, తేమ నుండి ఉపశమనం లభిస్తుంది, కొన్ని రోజులైనా ప్రశాంతంగా గడపవచ్చని అనుకుంటారు. అయితే దక్షిణ భారతదేశం లో కూడా వేసవి నుంచి ఉపశమనం అందించే అనేక ప్రదేశాలున్నాయి. వేసవిలో పర్యటించడానికి అనుకూలమైన 5 ఉత్తమ ప్రదేశాల గురించి తెలుసుకుందాం.. వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి. దీంతో పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్లడానికి ఇదే ఉత్తమ అవకాశమని తల్లిదండ్రులు భావిస్తారు. వేసవి కాలంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి హిమాచల్, కాశ్మీర్ , ఉత్తరాఖండ్ వంటి ప్రదేశాలకు వెళతారు. ఈ ప్రదేశాలు పర్వతాలతో నిండి ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. దీంతో ఇక్కడ వేడి, తేమ నుండి ఉపశమనం లభిస్తుంది, కొన్ని రోజులైనా ప్రశాంతంగా గడపవచ్చని అనుకుంటారు. అయితే దక్షిణ భారతదేశం లో కూడా వేసవి నుంచి ఉపశమనం అందించే అనేక ప్రదేశాలున్నాయి. వేసవిలో పర్యటించడానికి అనుకూలమైన 5 ఉత్తమ ప్రదేశాల గురించి తెలుసుకుందాం..

1 / 6

మున్నార్: దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిల్ స్టేషన్. ఇది పచ్చదనంతో నిండి ఉంటుంది. అందంలో కాశ్మీర్‌ను కూడా మించిపోతుంది. ఇక్కడి తేయాకు తోటలే దీనికి నిజమైన గుర్తింపు. వేసవిలో ఇక్కడి వాతావరణం చల్లగా.. తాజాగా ఉంటుంది. మీరు వెళ్తే తేయాకు తోటలను సందర్శించడంతో పాటు, ఎరవికులం నేషనల్ పార్క్, మట్టుపెట్టి ఆనకట్ట, అట్టుకల్ జలపాతాలను కూడా అన్వేషించవచ్చు.

మున్నార్: దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిల్ స్టేషన్. ఇది పచ్చదనంతో నిండి ఉంటుంది. అందంలో కాశ్మీర్‌ను కూడా మించిపోతుంది. ఇక్కడి తేయాకు తోటలే దీనికి నిజమైన గుర్తింపు. వేసవిలో ఇక్కడి వాతావరణం చల్లగా.. తాజాగా ఉంటుంది. మీరు వెళ్తే తేయాకు తోటలను సందర్శించడంతో పాటు, ఎరవికులం నేషనల్ పార్క్, మట్టుపెట్టి ఆనకట్ట, అట్టుకల్ జలపాతాలను కూడా అన్వేషించవచ్చు.

2 / 6

ఊటీ : ఉదకమండలం అని హిల్ స్టేషన్ల రాణి అని కూడా పిలుస్తారు. ఈ హిల్ స్టేషన్ కూడా చాలా అందంగా.. ప్రశాంతంగా ఉంటుంది. ఇక్కడ వాతావరణం పచ్చదనం, ప్రశాంతతతో మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. చాలా చక్కటి కలపతో చేసిన నివాసాలు డిఫరెంట్ అనుభవాన్ని ఇస్తాయి. వేసవిలో కూడా ఇక్కడ ఉష్ణోగ్రత చల్లగా ఉంటుంది. ఇక్కడ సందర్శించాల్సిన ప్రదేశాలు బొటానికల్ గార్డెన్, %బూ% సరస్సు, దొడ్డబెట్ట శిఖరం.

ఊటీ : ఉదకమండలం అని హిల్ స్టేషన్ల రాణి అని కూడా పిలుస్తారు. ఈ హిల్ స్టేషన్ కూడా చాలా అందంగా.. ప్రశాంతంగా ఉంటుంది. ఇక్కడ వాతావరణం పచ్చదనం, ప్రశాంతతతో మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. చాలా చక్కటి కలపతో చేసిన నివాసాలు డిఫరెంట్ అనుభవాన్ని ఇస్తాయి. వేసవిలో కూడా ఇక్కడ ఉష్ణోగ్రత చల్లగా ఉంటుంది. ఇక్కడ సందర్శించాల్సిన ప్రదేశాలు బొటానికల్ గార్డెన్, %బూ% సరస్సు, దొడ్డబెట్ట శిఖరం.

3 / 6

కూర్గ్: ఇక్కడి పచ్చదనం, పర్వతాలు దీనిని స్వర్గంలా అందంగా కనిపించేలా చేస్తాయి. కూర్గ్‌ను స్కాట్లాండ్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాఫీ తోటలను అన్వేషించవచ్చు. జలపాతాలను కూడా ఆస్వాదించవచ్చు. వేసవిలో సందర్శించడానికి , విశ్రాంతి తీసుకోవడానికి ఇది సరైన ప్రదేశం. ఇక్కడికి వెళ్తే ఖచ్చితంగా అబ్బి జలపాతం, దుబారే ఎలిఫెంట్ క్యాంప్, రాజా సీటు సందర్శించండి.

కూర్గ్: ఇక్కడి పచ్చదనం, పర్వతాలు దీనిని స్వర్గంలా అందంగా కనిపించేలా చేస్తాయి. కూర్గ్‌ను స్కాట్లాండ్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాఫీ తోటలను అన్వేషించవచ్చు. జలపాతాలను కూడా ఆస్వాదించవచ్చు. వేసవిలో సందర్శించడానికి , విశ్రాంతి తీసుకోవడానికి ఇది సరైన ప్రదేశం. ఇక్కడికి వెళ్తే ఖచ్చితంగా అబ్బి జలపాతం, దుబారే ఎలిఫెంట్ క్యాంప్, రాజా సీటు సందర్శించండి.

4 / 6

పొన్ముడి: పొన్ముడి సౌత్‌లోని తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్. స్వచ్ఛమైన గాలిని , పచ్చదనాన్ని ఆస్వాదించగల ప్రదేశం. ఈ ప్రదేశం ట్రెక్కింగ్, వన్యప్రాణులు, ప్రశాంతమైన లోయలకు అనువైనది. ఇక్కడ గోల్డెన్ వ్యాలీ, మినీ జలపాతాలు చూడదగ్గవి.

పొన్ముడి: పొన్ముడి సౌత్‌లోని తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్. స్వచ్ఛమైన గాలిని , పచ్చదనాన్ని ఆస్వాదించగల ప్రదేశం. ఈ ప్రదేశం ట్రెక్కింగ్, వన్యప్రాణులు, ప్రశాంతమైన లోయలకు అనువైనది. ఇక్కడ గోల్డెన్ వ్యాలీ, మినీ జలపాతాలు చూడదగ్గవి.

5 / 6

కున్నూర్: ఇది చాలా ప్రశాంతంగా, తక్కువ రద్దీగా ఉండే హిల్ స్టేషన్. ప్రశాంతమైన క్షణాలు గడపాలనుకుంటే కున్నూర్ ఉత్తమమైనది. ఇక్కడ టీ తోటలు, లాంగ్ డ్రైవ్‌లు, సహజ సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఇక్కడ కేసిమ్స్ పార్క్, డాల్ఫిన్స్ నోస్, లాంబ్స్ రాక్ సందర్శించదగినవి.

కున్నూర్: ఇది చాలా ప్రశాంతంగా, తక్కువ రద్దీగా ఉండే హిల్ స్టేషన్. ప్రశాంతమైన క్షణాలు గడపాలనుకుంటే కున్నూర్ ఉత్తమమైనది. ఇక్కడ టీ తోటలు, లాంగ్ డ్రైవ్‌లు, సహజ సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఇక్కడ కేసిమ్స్ పార్క్, డాల్ఫిన్స్ నోస్, లాంబ్స్ రాక్ సందర్శించదగినవి.

# మొదటిపేజీ తరువాయి

## ‘దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదు’



ఏండ్లు గడిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 52,000 మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చాం. మిగిలిన ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించాం.నిరుద్యోగ యువత తలెత్తుకొనేలా రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చాం. భారతదేశంలో ఇలాంటి పథకం ఎక్కడా లేదు. జూన్ రెండవ తేదీ కల్లా యువజన వికాసం పథకం లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తాం. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నాయి. సిబిల్ స్కోర్ కు రాజీవ్ యువ వికాస్ పథకానికి ఎలాంటి సంబంధం లేదు’ అని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తా



ఖండించారు కార్యకర్తగా కేసీఆర్, పార్టీ ఆదేశాలను పూర్తిగా పాటిస్తానని తేల్చిచెప్పారు. తనపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారాన్ని అప్పుడే ఖండించానని, బీఆర్ఎస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారని గుర్తు చేశారు.“సోషల్ మీడియాలో వచ్చిన వార్తల మీద ఎక్స్‌లో అదే రోజు నేను ఖండించాను. చివరికి మా నాయకులు దాసోజు శ్రవణ్, ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు చెప్పి పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ కూడా ఇచ్చాం. దానిని నా ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసి ఇటువంటి ఫేక్? ప్రచారాలు నమ్మొద్దని ప్రజలను కోరాం. తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరిన విషయం మీ అందరికీ తెలిసిందే. కేసీఆర్? మా పార్టీ అధ్యక్షులు. ఆయన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే కార్యకర్త హరీశ్?రావు అని వందల సార్లు చెప్పాను. కేటీఆర్?కు నాయకత్వం అప్పజెప్పితే స్వాగతిస్తాను. ఒక కార్యకర్తగా పార్టీ నిర్ణయాన్ని స్వాగతిస్తాను”

## సీజ్‌ఫైర్‌తో అంతా ముగిసినట్టు కాదు పాక్ కొత్త మెలిక

**పాకిస్తాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో సింధు జలాల ప్రస్తావన చేస్తూ దానికి సీజ్‌ఫైర్‌తో ముడిపెట్టారు.**



భారత్ ధాటికి కాల్పుల విరమణ ప్రతిపాదనతో కాళ్లబేరానికొచ్చిన పాకిస్తాన్ ఇప్పుడు కొత్త మెలికను తెరపైకి తీసుకొస్తోంది. పాకిస్తాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో సింధు జలాల ప్రస్తావన చేస్తూ దానికి సీజ్‌ఫైర్‌తో ముడిపెట్టారు. సింధూ జలాల ఒప్పందానికి సంబంధించిన అపరిష్కృత అంశాల వల్ల కాల్పుల విరమణకు ప్రమాదం ఉందని హెచ్చరించారు.“సింధూ జలాల అంశం పరిష్కరించడంలో భారత్, పాక్ విఫలమైతే కాల్పుల విరమణ ప్రమాదంలో పడుతుంది. అపరిష్కృతంగానే మిగిలిపోతే ఇది యుద్ధ చర్యగా పరిగణించాల్సి వస్తుంది” అని దార్ వ్యాఖ్యానించారు.కాగా, భారతదేశం అటు భూతలం, అటు గగనతలంపై విజృంభించి పాక్ మిలటరీకి భారీ నష్టం చేకూర్చింది. దీంతో అంతర్జాతీయంగా వచ్చిన అపఖ్యాతి నుంచి దృష్టి మళ్లించేందుకే దార్ ఈ వ్యాఖ్యలు చేసినట్టు న్యూఢిల్లీ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశాయి. “రక్తం, నీళ్లు కలిసి పారవు” అంటూ భారత ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రాత్రి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో నిష్కర్షగా చెప్పారు. ఆ మరుసటి రోజే ఇషాక్ దార్ తాజా వ్యాఖ్యలు చేశారు.జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు 26 మంది టూరిస్టులను ఇటీవల అమానుషంగా కాల్చిచంపడంతో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తాయి. దీనిపై భగ్గుమన్న భారత్ సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకోవడంతో పాటు పాక్‌పై పలు కఠిన నిర్ణయాలు తీసుకుంది. “ఆపరేషన్ సిందూర్” పేరుతో పాక్, పీఓకేలోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలను భారత సేన నేలమట్టం చేసింది. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఇందుకు ప్రతిగా సరిహద్దుల్లో డ్రోన్లు, క్షిపణులతో పాక్ దాడులు జరపడంతో భారత బలగాలు భీకరంగా విరుచుకుపడ్డాయి. దీంతో బెంబేలెత్తిన పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదనతో ముందుకు రావడంతో భారత్ అందుకు అంగీకరించింది.



## భారత్ మాతా కీ జై నినాదం కాదు సైనికులు చేసే ప్రతిజ్ఞ

మొదటిపేజీ తరువాయి

భూభాగంలోకి చొచ్చుకెళ్లి విధ్వంసం సృష్టించాయని, పాక్‌లో ఎక్కడ కూడా ప్రశాంతంగా శ్వాస తీసుకునే అవకాశం లేకుండా చేశామని మోదీ అన్నారు. పాక్ సైన్యానికి నిద్రలేని పరిస్థితి సృష్టించామన్నారు. భారత వైమానిక స్థావరాలపై దాడులు చేసేందుకు పాక్ నిరంతరం ప్రయత్నించిందని ఐతే సరిహద్దుల ఆవలే మన త్రివిధదళాలు ఆ దాడులను తిప్పికొట్టాయని తెలిపారు. పంజాబ్‌లోని జలంధర్ జిల్లాలో ఉన్న ఆదంపుర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన ఆయన, సైనికులతో మాట్లాడారు.

ఆపరేషన్ సిందూర్ భారత్ ఆత్మవిశ్వాసానికి కొత్త ప్రమాణాలను లిఖించిందన్న మోదీ, కేవలం 25 నిమిషాల్లో సరిహద్దు ఆవల ఉగ్ర స్థావరాలను కచ్చితంగా గురిచూసి కొట్టామని తెలిపారు. మన క్షిపణి రక్షణ వ్యవస్థ ముందు పాక్ డ్రోన్లు, క్షిపణులు, విమానాలన్నీ తుడిచిపెట్టుకు పోయాయన్నారు. మన త్రివిధదళాలు చూపిన సామర్థ్యం ప్రపంచాన్ని నివ్వెరపరిచిందని తెలిపారు. మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ ఇచ్చే సమాధానం ఎలా ఉంటుందో పాక్‌కు అర్థమైందని మోదీ వెల్లడించారు.

ఉగ్రదాడి జరిగితే నచ్చిన సమయంలో నచ్చినట్లు భారత్ ప్రతీకార దాడి చేస్తుందని మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదులు, ఉగ్రవాదానికి మద్దతిచ్చే వారిని వేర్వేరుగా చూడమని అన్నారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిలింగ్‌కు భారత్ ఎట్టిపరిస్థితుల్లనూ తలొగ్గదని అన్నారు. త్రివిధదళాలు ఎవరి బాధ్యత వారు అద్భుతంగా నిర్వహించారని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో మానవశక్తి, యంత్రశక్తి మధ్య అద్భుతమైన సమన్వయంతో పని చేసినట్లు చెప్పారు.

అంతకుముందు ఆదంపుర్ ఎయిర్‌బేస్‌లో మోహరించిన ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ ముందు




నిలబడి సెల్యూట్ చేశారు ప్రధాని మోదీ. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న వాయుసేన సిబ్బందితో ముచ్చటించిన వారిని అభినందించారు. దాదాపు గంటన్నరకుపైగా వైమానిక కేంద్రంలో గడిపిన ప్రధాని మోదీ, ఆపరేషన్ సిందూర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత వైమానిక దళ సిబ్బందితో కలిసి పెద్దపెట్టున భారత్ మాతాకీ జై, జై జవాన్ నినాదాలు చేశారు.

## ఖజానా పెరగాలి

మొదటిపేజీ తరువాయి

రూ.1,34,208 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించినట్లు సీఎం తెలిపారు.పన్ను ఎగవేతలను సమర్థవంతంగా అరికట్టేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, కృత్రిమ మేధను (ఏఐ) వినియోగించుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అన్ని శాఖల సమాచారంతో ‘డేటా లేక్’ ఏర్పాటు చేయాలని, ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. దీని ద్వారా పన్ను చెల్లింపుదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, ఎగవేతలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. బంగారం కొనుగోళ్లలో రాష్ట్రం ముందున్నప్పటికీ, పన్నుల రూపంలో ఆశించిన ఆదాయం రాకపోవడంపై దృష్టి సారించాలని సూచించారు.అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలకు, దాని విలువ నిర్ధారణకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. వేల కోట్ల విలువైన ఎర్రచందనం రాష్ట్రానికి ఒక వరం లాంటిదని, దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఖజానాకు భారీ ఆదాయం సమకూర్చుకోవచ్చని అన్నారు. కమిటీ ద్వారా ఎర్రచందనం నిల్వలు, వాటి విలువపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రవాణాను కఠినంగా నియంత్రించాలని, మద్యం సరఫరా నుంచి అమ్మకాల వరకు పూర్తి పారదర్శకత ఉండేలా రియల్ టైమ్ ట్రాకింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ ఆదాయం ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే తక్కువగా ఉండటంపై దృష్టి సారించి, ఆదాయ మార్గాలను అన్వేషించాలని కోరారు. నూతన



ఎక్సైజ్ విధానం సత్ఫలితాలనిస్తున్నా, మరింత మెరుగుపడాలన్నారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) మే 11 నాటికి కేంద్రం నుంచి రూ.12,717 కోట్లు మాత్రమే వచ్చాయని, ఇది గత ఏడాదితో పోలిస్తే 26 శాతం తక్కువని అధికారులు సీఎంకు వివరించారు. ఆదాయార్జన శాఖలన్నీ నిర్దేశిత లక్ష్యాలను అధిగమించి, రాష్ట్ర ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధం

మొదటిపేజీ తరువాయి

దీనివల్ల అనుమతుల ప్రక్రియ వేగవంతమై, సంస్థలు త్వరితగతిన కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలవుతుందని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. విశాఖపట్నం నగరాన్ని అత్యాధునిక ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఐటీ కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.పౌరసేవలను మరింత సులభతరం చేసే దిశగా, ‘మన మిత్ర’ యాప్‌లో అందుబాటులో ఉన్న 317 సేవలను నెలాఖరు నాటికి 400కు పెంచాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. ధృవపత్రాలకు బ్లాక్‌చెయిన్, క్యూఆర్ కోడ్ సాంకేతికత జోడించాలని, పన్నుల బకాయిల వివరాలను వాట్సాప్ ద్వారా తెలిపేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్టీజీఎస్‌లో డేటా పాయింట్లు, కేపీఐలను ఇంటిగ్రేట్ చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమాచారాన్ని రియల్ టైమ్‌లో పొందుపరచాలన్నారు. వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించే వ్యవస్థను పటిష్టం చేయాలని, విశాఖలో జూన్ 9, 10 తేదీల్లో జరిగే ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కోరారు.వివిధ ప్రభుత్వ శాఖల సమాచారాన్ని ఏకీకృతం చేసి, కృత్రిమ మేధ (ఏఐ) జోడించి ఒకే వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తేవాలని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సరళతరం చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని జీవోలు, యాప్‌లను ఒకే వేదికపైకి తెచ్చి, ప్రజలకు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐటీ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్, ఈడీబీ సీఈఓ సాయికాంత్



వర్మ తదితరులు పాల్గొన్నారు.

## హతమైన ఉగ్రవాదులకుపాక్ రూ.14 కోట్లు నజరానా

మొదటిపేజీ తరువాయి

ఇచ్చేందుకు పాకిస్తాన్ సర్కార్ సన్నద్ధమవుతోంది. ఆపరేషన్ సింధూర్‌లో మరణించిన ఉగ్రవాదుల కుటుంబాలందరికీ ఒక్కొక్కరికి రూ.1 కోటి ఆర్థిక సహాయం అందించనున్నట్లు పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది. దీని కోసం షాబాజ్ షరీఫ్ ప్రభుత్వం షుహాద్ ప్యాకేజీని ప్రకటించింది.ఆపరేషన్ సిందూర్ సమయంలో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ ఇంటిపై భారత్ సైన్యం దాడి చేసింది. బహవల్పూర్‌లో ఉన్న మసూద్ ఇల్లు నేలమట్టం అయ్యింది. ఈ ఘటనలో మసూద్‌తో సంబంధం ఉన్న 14 మంది అక్కడికక్కడే మరణించారు. ఈ కారణంగానే పాకిస్తాన్ ప్రభుత్వం షుహాద్ ప్యాకేజీ నుండి మసూద్ కు రూ.14 కోట్లు ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఇదిలావుంటే, దాడి తర్వాత, మసూద్ అజార్ స్వయంగా ఒక ప్రకటన విడుదల చేశాడు. భారతదేశం చేసిన ఆపరేషన్ వల్ల తన అక్క, బావమరిది తోపాటు అతని పిల్లలు మరణించారని మసూద్ చెప్పాడు. దీని తరువాత, మసూద్ సోదరుడు రవూఫ్ మరణ వార్త కూడా బయటకు వచ్చింది. పాకిస్తాన్ మీడియా ప్రకారం, ఈ దాడిలో రవూఫ్ కూడా మరణించాడు. ఈ మరణాల వార్త విన్న తర్వాత మసూద్ చాలా కలత చెందాడు. మసూద్ ఒక లేఖ విడుదల చేశాడు. నేను ఇప్పుడు జీవించాలని అనుకోవటం లేదని. నేను కూడా ఇప్పుడు చనిపోవాలనుకుంటున్నాను అంటూ భావోద్వేగానికి లోనయ్యాడు. మసూద్ కుటుంబానికి చెందిన ఉగ్రవాదు లందరినీ చంపారు. వారందరికీ మసూద్ సంరక్షకుడు. మసూద్ బావమరిది తన సొంత మదర్సాలో పిల్లలకు శిక్షణ ఇచ్చేవాడు. సోదరి కూడా మసూద్ ఇంట్లో నివసించేది. అదేవిధంగా, అతని సోదరుడు జైషేతో సంబంధం కలిగి ఉన్నాడు. కాందహార్ విమాన హైజాక్ కేసులో ప్రధాన సూత్రధారి కూడా. అంటే, ప్రకటించిన పరిహారం మొత్తం ప్రకారం, ప్రతి ఉగ్రవాదికి మసూద్‌కు రూ. 1 కోటి ఇవ్వడం జరుగుతుంది. అయితే, బహావల్‌పూర్‌లో చనిపోయిన వ్యక్తులకు సంబంధించిన డబ్బు ఎవరికి ఇస్తారన్న దానిపై పాకిస్తాన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించలేదు. మరోవైపు పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్‌లో మసూద్ అజార్ బహావల్ పూర్ స్థావరం పూర్తిగా నేలమట్టమైంది. ఉగ్రసంస్థ జైషే మహమ్మద్ హెడ్‌క్వార్టర్ ఇదే. బహావల్ పూర్ పాక్‌లో 12వ అతిపెద్ద నగరం..




ఇక్కడున్న జామియా మసీద్ సుభాన్ అల్లా కాంప్లెక్స్ నుంచి జైషే మహమ్మద్ టెర్రర్ ప్లాన్స్ వేస్తోంది. దాదాపు 18 ఎకరాల్లో ఉంది ఆ సంస్థ టెర్రర్ క్యాంప్ ఉంది. దాన్ని సమాధి చేయడంతో మసూద్ అజార్ రగిలిపోతున్నాడు. పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగినప్పటి నుండి మసూద్ అజార్ అజ్ఞాతంలో ఉన్నాడు.మసూద్ అజార్ మొదట్లో హర్కతుల్ ముజాహిద్దీన్ అనే ఉగ్రవాద సంస్థతో మొదలుపెట్టి.. 2000 సంవత్సరంలో జైష్-ఎ-మహ్మద్ అనే ఉగ్రవాద సంస్థను స్థాపించాడు. మసూద్ అజార్‌ని 1994లో భారత ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టింది. అతన్ని విడిపించేందుకు ఉగ్రవాదులు 1999లో భారత విమానాన్ని హైజాక్ చేశారు. దీంతో అతనితో పాటు మరో ఇద్దరిని భారత్ విడుదల చేయాల్సి వచ్చింది. ఇప్పుడు అతడ్ని మట్టుబెట్టేందుకు భారత్ ఆర్మీ దూకుడు మీదుంది.ఆపరేషన్ సింధూర్ తర్వాత మసూద్ అజార్ పరిస్థితేంటన్నది ఎవరికీ తెలీట్లేదు. మసూర్ అజార్ ఇప్పుడెక్కడున్నాడు..? ఎప్పుడూ హై సెక్యూరిటీ కల్పించే పాకిస్థాన్ ప్రభుత్వమే అతనికి సెక్యూరిటీ కల్పించిందా..? లేక మరెక్కడైనా దాక్కున్నాడా అన్నది తెలియట్లేదు. అంతేకాదు ప్రతీకారం తప్పదన్న లేఖ అతనిదేనా.. లేకపోతే ఉగ్రగురువు పోవటంతో అతని తోకలెవరన్నా వదిలారా అన్న డౌట్ కూడా ఉత్పన్నమవుతోంది. మరోవైపు మసూద్ అజార్‌పై భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు కథ మిగిలే ఉందంటూ ఆయన కామెంట్స్ చర్చనీయాంశమయ్యాయి.

## కృష్ణబిలం శబ్దాలు.. కనుగొన్న నాసా

మొదటిపేజీ తరువాయి

కృష్ణబిలం అనేది ఎప్పటికీ అంతు చిక్కని రహస్యమే. అంతర్జాతీయ పరిశోధన సంస్థలు ఎన్ని అంశాలను బయటపెట్టినా ఇంకా ఎన్నో ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వస్తూనే ఉంటాయి. అమెరికా అంతరక్షి పరిశోధన సంస్థ అయిన నాసా ఇప్పటికే బ్లాక్‌హోల్స్‌కు చెందిన ఎన్నో విశేషాలను వెలుగులోకి తీసుకొచ్చింది. తాజాగా మరో ఆశ్చర్యకర అంశాన్ని వెల్లడి చేసింది. కృష్ణబిలానికి చెందిన మూడు కొత్త శబ్దాలను నాసా వెలుగులోకి తీసుకొచ్చింది.సోనిఫికేషన్ ప్రక్రియ ద్వారా నాసా ఆ శబ్దాలను రికార్డ్ చేసింది. స్పేస్ టెలిస్కోప్ అందించిన డేటాను శబ్దాలుగా మార్చింది. అవి బ్లాక్‌హోల్స్ గురించి మరింత సమాచారాన్ని అందించనున్నాయి. ఈ ప్రక్రియ కోసం నాసా చంద్ర ఎక్స్‌రే అబ్జర్వేటరీ, జేమ్స్ వెబ్ స్పేస్ టెలిస్కోప్, ఇమేజింగ్ ఎక్స్‌రే పోలారిమెట్రీ ఎక్స్‌ప్లోరర్ వంటి పరికరాలను ఉపయోగించింది. వాటి ద్వారా ఆ మూడు శబ్దాలను శాస్త్రవేత్తలు రికార్డు చేశారు.బ్లాక్‌హోల్స్ అనేవి స్థిరంగా ఉండవు. అవి కాలంతో మారుతూ ఉంటాయి. కాలంతో పాటు వాటి పరిమాణంలో కూడా మార్పు వస్తుంది. అలాగే వాతావరణ పరిస్థితులు కూడా క్రమంగా మారుతుంటాయి. ఈ శబ్దాల ద్వారా బ్లాక్‌హోల్స్ డైనమిక్ నేచర్‌ను అర్థం చేసుకోవచ్చని నాసా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ మూడు శబ్దాల ద్వారా బ్లాక్‌హోల్ గురించి మరింత సమాచారాన్ని అధ్యయనం చేయవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.






## బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్ ఈ రెండు ప్లాన్స్ వ్యాలిడిటీ పెంపు

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు.. బిఎస్ఎన్ఎల్ తన రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచాలని నిర్ణయించింది. మదర్స్ డే సందర్భంగా ప్రభుత్వ టెలికాం కంపెనీ రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును 29 రోజులు పెంచింది. దీనితో పాటు, వినియోగదారులకు రూ.120 వరకు చౌకగా మూడు రీఛార్జ్ ప్లాన్లను అందిస్తున్నారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. మే 7వ తేదీ అంటే ఈరోజు నుండి మే 14వ తేదీ వరకు వెబ్‌సైట్ లేదా సెల్ఫ్ కేర్ యాప్ నుండి రీఛార్జ్ చేసుకుంటే, ఈ రెండు ప్రీపెయిడ్ ప్లాన్‌లలో మునుపటి కంటే ఎక్కువ వాలిడిటీని వినియోగదారులు పొందుతారు. మే 11వ తేదీ ఆదివారం మదర్స్ డే సందర్భంగా ఈ ఆఫర్ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించింది.



**రూ.1499 ప్లాన్:**

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఈ రీఛార్జ్ ప్లాన్ రూ.1,499కు వస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు 336 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. అయితే, మదర్స్ డే ఆఫర్ కింద వినియోగదారులు ఈ ప్లాన్‌లో 365 రోజులు అంటే పూర్తి సంవత్సరం చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌ల గురించి మాట్లాడుకుంటే, వినియోగదారులు అపరిమిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని పొందుతారు.

## భారత్ పాక్ ఉద్రిక్తతల నడుమ పసిడి రూటు ఎటువైపు గోల్డ్ రేటు పెరుగుతుందా తగ్గుతుందా

భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, బంగారం ధరలపై ఈ భౌగోళిక-రాజకీయ సంక్షోభం ఎలాంటి ప్రభావం చూపుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఇటీవలి రిపోర్టుల ప్రకారం, భారత సైన్యం పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద కేంద్రాలపై క్షిపణి దాడులు జరిపింది, దీనికి ప్రతీకారంగా పాకిస్తాన్ సైన్యం కూడా స్పందించడంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ పరిస్థితుల్లో బంగారం ధరలు పెరుగుతాయా, తగ్గుతాయా అనే విషయాలు తెలుసుకుందాం.. భారత్-పాకిస్తాన్ ఘర్షణలు బంగారం ధరలను పెంచే అవకాశం ఉందని అనేక రిపోర్టులు సూచిస్తున్నాయి. భారత్‌లో బంగారం ధరలు మే 7, 2025న 10 గ్రాములకు రూ. 1,00,750 (99.9% స్వచ్ఛత)కి చేరాయి, ఇది మునుపటి రోజు రూ. 99,750 నుండి రూ. 1,000 పెరుగుదలను సూచిస్తుంది. ఈ పెరుగుదలకు భౌగోళిక ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇండియా-పాక్ సైనిక చర్యలు, ప్రధాన కారణంగా చెప్పబడుతున్నాయి. భారత్, పాకిస్తాన్ రెండూ ప్రపంచంలో అతిపెద్ద బంగారం వినియోగదారులు, కాబట్టి ఈ దేశాల్లో అస్థిరత బంగారం డిమాండ్‌ను పెంచుతుంది. ఉదాహరణకు, 2002లో ఇండియా-పాక్ సరిహద్దు ఉద్రిక్తతల సమయంలో బంగారం ధరలు 27 నెలల గరిష్ట స్థాయికి చేరాయి. అలాగే, 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయంలో బంగారం ధరలు 8% పెరిగాయి. ఈ చారిత్రక ఉదాహరణలు యుద్ధ సమయాల్లో బంగారం ధరలు సాధారణంగా పెరుగుతాయని సూచిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా, ఈ ఘర్షణల కారణంగా బంగారం ధరలు మే 6, 2025న ఒక్క రోజులో 3.5% పెరిగి, ఔన్స్‌కు 2,450 డాలర్‌కి చేరాయి. ఈ పెరుగుదలకు ఇండియా-పాక్ ఘర్షణతో పాటు, అమెరికా-చైనా వాణిజ్య చర్చలు, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ వంటి ఇతర భౌగోళిక సమస్యలు కూడా దోహదపడ్డాయి. భారత రూపాయి విలువ తగ్గడం కూడా బంగారం దిగుమతులను ఖరీదైనదిగా చేస్తుంది, దీనివల్ల దేశీయ ధరలు పెరుగుతాయని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**బంగారం ధరలు తగ్గే చాన్స్ ఉందా?**

అయితే, కొన్ని రిపోర్టులు బంగారం ధరలు తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. మే 7, 2025న కొన్ని భారతీయ నగరాల్లో బంగారం ధరలు తగ్గాయి. ఉదాహరణకు, ముంబైలో 22-క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ. 90,750, 24-క్యారెట్ రూ. 99,000 వద్ద ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధరలు 1.8% తగ్గి, ఔన్స్‌కు 3,369.65 డాలర్ కి చేరాయి. ఈ తగ్గుదలకు అమెరికా-చైనా వాణిజ్య చర్చలు ఉద్రిక్తతలను తగ్గించడం, ఫెడరల్ రిజర్వ్ రేట్లను మార్చకపోవడం వంటి కారణాలు దోహదపడ్డాయి. ఒకవేళ ఇండియా-పాక్ ఘర్షణలు తగ్గి, రూపాయి విలువ బలపడితే, బంగారం దిగుమతులు చౌకగా మారి, దేశీయ ధరలు తగ్గవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా డాలర్ బలపడటం కూడా బంగారం ధరలను తగ్గించే అంశం. డాలర్ బలంగా ఉన్నప్పుడు, ఇతర కరెన్సీలతో బంగారం కొనుగోలు ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల డిమాండ్ తగ్గుతుంది. అలాగే, భారత్‌లో లాభాల స్వీకరణ (ప్రాఫిట్ బుకింగ్) కారణంగా కొన్ని ప్రాంతాల్లో ధరలు తగ్గాయి. ఒకవేళ ఈ ఘర్షణలు స్వల్పకాలికంగా ఉంటే, మార్కెట్ విశ్వాసం పెరిగి, బంగారం ధరలు తగ్గే అవకాశం ఉంది.

**భారత్-పాక్ ఘర్షణల ప్రభావం**

భారత్-పాకిస్తాన్ ఘర్షణలు కేవలం బంగారం ధరలపైనే కాక, ఆర్థిక వ్యవస్థలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. భారత్‌లో రక్షణ బడ్జెట్ పెరగడం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆలస్యం కావడం వంటివి ఆర్థిక వృద్ధిని పరిమితం చేయవచ్చు. పాకిస్తాన్‌లో 22 బిలియన్ డాలర్ల బాహ్య రుణ ఒత్తిడి, రెమిటెన్స్‌లపై ఆధారపడటం వంటి సమస్యలు ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రతరం చేయవచ్చు. ఈ ఆర్థిక అస్థిరత బంగారం డిమాండ్‌ను మరింత పెంచుతుంది, ఎందుకంటే ఈ రెండు దేశాలు బంగారం ఆధారిత సంస్కృతులను కలిగి ఉన్నాయి, పండుగలు, వివాహాల సమయంలో బంగారం కొనుగోళ్లు గణనీయంగా పెరుగుతాయి.



**నిపుణులు ఏమంటున్నారు..?**

కొందరు నిపుణులు ఈ ఘర్షణలు తీవ్రమైతే బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ఉదాహరణకు, ఆసియా టైమ్స్ రిపోర్ట్ ప్రకారం, ఈ ఘర్షణలు మరింత తీవ్రమైతే బంగారం ధరలు పెరగవచ్చు. అయితే, కోటక్ సెక్యూరిటీస్ నిపుణురాలు కైనత్ చైన్‌వాలా, ఒకవేళ ఉద్రిక్తతలు తగ్గితే, రూపాయి బలపడి, దేశీయ బంగారం ధరలు అంతర్జాతీయ ధరలతో పోలిస్తే గణనీయంగా తగ్గవచ్చని అభిప్రాయపడ్డారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్లను తగ్గించే అవకాశం ఉంటే, బంగారం ధరలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చని కొందరు విశ్లేషకులు సూచిస్తున్నారు

## సిందూరం అంటే ఏమిటి దీని ప్రత్యేకత ఏమిటి

వెర్మిలియన్ రెండు రకాలు, మొదటిది సహజమైనది. రెండవది కృత్రిమ వెర్మిలియన్. ఎండిన ఒంటె పండ్ల విత్తనాలనుbaగా ఎండబెట్టి, తరువాత రుబ్బుతారు. దీని తరువాత, పసుపు, సున్నం, పాదరసం కలిపి వెర్మిలియన్ తయారు చేస్తారు. ఇప్పుడు వెర్మిలియన్‌లో రసాయనాలను ఉపయోగించడం.. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. భారతీయ సంస్కృతిలో సిందూరానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. భారతీయ స్త్రీలలో సింధూరం అదృష్టానికి చిహ్నంగా పరిగణిస్తారు. దీనిని ఇంగ్లీషులో వెర్మిలియన్ అంటారు. దీనికి మతపరమైన ప్రాముఖ్యత కూడా ఉంది, కానీ వెర్మిలియన్ ఎలా తయారు చేస్తారు? దానిని ఎక్కడ పండిస్తారో మీకు తెలుసా? దాని గురించి తెలుసుకుందాం. ఈ వ్యాపారం బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గురించి తెలుసుకుందాం.

## మళ్లీ షాకిచ్చిన బంగారం ఒక్కరోజులోనే భారీగా పెరిగిన ధరలు.. తులం ఎంత ఉందంటే



భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

**వెండి ధరలు..**

హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.1,10,900

## ఆ విషయంలో జపాన్‌ను అధిగమించిన భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థాన



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో.. భారతదేశం 2025 నాటికి జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ ఏప్రిల్ 2025లో ఈ సమాచారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ నామమాత్రపు 4187.017 బిలియన్లకు పెరుగుతుంది. మరోవైపు, జపాన్ జిడిపి 4186.431 బిలియన్లుగా అంచనా వేసింది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. జిడిపి పరంగా భారతదేశం తరువాత అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో భారతదేశం జర్మనీని అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా. 2027 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లను దాటుతుంది. ఆ సమయంలో భారతదేశ 5069.47 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అదే సమయంలో 2028 లో భారతదేశ జిడిపి 5584.476 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. ఆ సమయంలో జర్మనీ 5251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుంది.

**భారతదేశ వృద్ధి రేటు ఎంతగా ఉంటుంది?**

అంచనాల ప్రకారం.. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా రాబోయే పదేళ్ల పాటు తమ స్థానాలను నిలుపుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి 2025 నాటికి భారతదేశ వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. జనవరి ఔట్‌లుక్ నివేదిక దీనిని 6.5 శాతంగా అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6 శాతం వృద్ధి రేటుతో వృద్ధి చెందే ఏకైక ఆర్థిక వ్యవస్థగా ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక ఔట్‌లుక్ ప్రపంచ వృద్ధి రేటును 2.8 శాతంగా అంచనా వేసిందని అన్నారు. ఇందులో 127 దేశాల వృద్ధి రేటు తగ్గుదల కూడా ఉంది. ఇది ప్రపంచ జిడిపిలో 86 శాతం. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేశారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశ జిడిపి వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు దీనిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఆ తరువాత మూడీస్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును 6.3 శాతానికి సవరించింది. ప్రపంచ ఆర్థిక విధానాలకు సంబంధించిన అనిశ్చితి వినియోగదారులు, వాణిజ్యం, ఆర్థిక పరిణామాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి

## ప్రపంచంలోని టాప్ 5 యూట్యూబ్ ఛానెల్స్ ఇవే! నంబర్ 1లో ఏదో తెలుసా

తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం.. 2005లో ప్రారంభించినప్పటి నుండి యూట్యూబ్ ప్రపంచవ్యాప్తంగా వినోదం, విద్య, సమాచారానికి అత్యంత ఇష్టపడే మాధ్యమంగా మారింది. మీరు నవ్వాలనుకున్నా, తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం. ఇది నంబర్ 1: మిస్టర్ బీస్ట్ అని పిలువబడే జిమ్మీ డోనాల్డ్‌సన్ ప్రస్తుతం %శీబుబఎవ%లో అత్యధికంగా సభ్యత్వం పొందిన సృష్టికర్త. ఇది నంబర్ 1 స్థానంలో ఉంది. అతను తన %శీబుబఎవ% ఛానెల్‌ను 20 ఫిబ్రవరి 2012న ప్రారంభించాడు. అతని ఛానెల్‌లో 842 వీడియోలు ఉన్నాయి. అతని ఛానెల్‌కు 391 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. మిస్టర్ బీస్ట్ తన అద్భుతమైన సవాళ్లు, మిలియన్ డాలర్ల బహుమతులు, అద్భుతమైన విన్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. అతను 2017 లో 100,000 సార్లు లెక్కించిన తర్వాత సంచలనం సృష్టించాడు. అలాగే అప్పటి నుండి అతని వీడియోలు నిరంతరం వైరల్ అవుతున్నాయి. ఫోర్బ్స్ ప్రకారం.. అతని నికర విలువ దాదాపు 1 బిలియన్. టి-సిరీస్: రెండవ స్థానంలో భారతీయ సంగీత లేబుల్, చలనచిత్ర నిర్మాణ సంస్థ అయిన %ఱ%-సిరీస్ ఉంది. దీని ఛానెల్ బాలీవుడ్ పాటలు, సినిమా ట్రైలర్లు, మ్యూజిక్ వీడియోలతో నిండి ఉంది. ఈ ఛానెల్ హిందీ, పంజాబీ, ఇతర భాషలలోని పాటలతో భారతీయ, ప్రపంచ ప్రేక్షకులను కలుపుతుంది. ఈ ఛానెల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్యలో తర్వాత రెండవ స్థానంలో ఉంది. %ఱ%-సిరీస్ ఛానెల్‌లో దాదాపు 2200 వీడియోలు ఉన్నాయి. అదే సమయంలో ఈ ఛానెల్‌కు 293 మిలియన్ల మంది సభ్యులు ఉన్నారు. కోకోమెలాన్: పిల్లలకు అత్యంత ప్రజాదరణ పొందిన ఛానెల్లలో కోకోమెలాన్ ఒకటి. అతని ఛానెల్‌లో దాదాపు 1400 వీడియోలు ఉన్నాయి. ఈ ఛానెల్ 2006లో ప్రారంభించారు. దీని యానిమేటెడ్ నర్సరీ రైమ్స్, విద్యా పాటలు దీనిని మూడవ స్థానానికి తీసుకువచ్చాయి. రంగురంగుల గ్రాఫిక్స్, ఆకర్షణీయమైన బాణీలు, సరళమైన భాష పిల్లలను మళ్లీ మళ్లీ వచ్చేలా చేస్తాయి. దాని "బాత్ సాంగ్" వీడియో 5 బిలియన్లకు పైగా వీక్షించారు. సెట్ ఇండియా: సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ ఇండియా ఒక ప్రముఖ హిందీ వినోద ఛానల్. ఇది టీవీ షోలు, రియాలిటీ షోలు, డ్రామా సీరియల్స్ కు బాగా ప్రాచుర్యం పొందింది. ఈ ఛానెల్ భారతీయ టెలివిజన్ ప్రపంచంలో ఒక పెద్ద పేరు, 24/7 వినోదానికి ప్రసిద్ధి చెందింది. దయానా కిడ్స్ షో: కిడ్స్ దయానా షోలో చిన్న అమ్మాయి దయానా, ఆమె సోదరుడు రోమా సరదాగా, సృజనాత్మకంగా ఉండే వీడియోలలో కనిపిస్తారు. పిల్లల వినోదం కోసం రూపొందించిన ఈ ఛానెల్ అనేక భాషలలో అందుబాటులో ఉంది. ప్రపంచవ్యాప్తంగా పిల్లల మొదటి ఎంపికగా మారింది. యానిమేషన్, లైవ్ యాక్టింగ్, సంగీతం అద్భుతమైన కలయిక దీనిని ప్రత్యేకంగా చేస్తుంది.




## భారతదేశంలో రైళ్లకు వేర్వేరు పేర్లు ఎలా పెడతారో తెలుసా



రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.

**1 / 6**

రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు.



బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు. రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు. బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు.

**2 / 6**

రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు.

**3 / 6**

శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది. శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది.

**4 / 6**

దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది. దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది.

**5 / 6**

ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది. ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 8330911110 , 8330922220 , E-mail : akshratimes@gmail.com